కర్నూలు | నంద్యాల వార్త

13 ఫిబ్రవరి 2026 శుక్రవారం పేజీలు 4

రాష్ట్ర ప్రభుత్వంచే.. పట్టువస్త్రాల సమర్పణ

శ్రీశైలం ప్రాజెక్టు ఫిబ్రవరి 12, ప్రభాతవార్త :
మహా శివరాత్రి బ్రహ్మోత్సవాలను పురస్కరించు కుని గురువారం నాడు సాయంకాలం రాష్ట్ర ప్రభుత్వం తరుపున రాష్ట్ర దేవదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి,స్థానిక శాసనసభ్యులు బుడ్డా రాజశేఖరరెడ్డితో కలిసి శ్రీస్వామిఅమ్మ వార్లకు పట్టువస్త్రాలను సమర్పించారు. ఈ సమర్పణ కార్యక్రమంలో దేవదాయ కమిషనరు, కె. రామచంద్ర మోహన్, జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా, చీఫ్ ఫెస్టివల్ ఆఫీసర్ ఎస్.ఎస్. చంద్రశేఖర ఆజాద్ , ధర్మకర్తల అధ్యక్షులు పోతుగుంట రమేష్ నాయుడు, కార్యనిర్వహణా ధికారి యం.శ్రీనివాసరావు వారు పలువురు ధర్మకర్తల మండలి సభ్యులు పాల్గొన్నారు. కార్యక్రమములో ముందుగా ఆలయ రాజగోపురం వద్ద వస్త్ర సమర్పణ సంకల్పం, వస్త్రాలకు పూజాదికాలు మొదలైన కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం మంత్రి మరియు స్థానిక శాసనసభ్యుల మేళతాళాలతో ఆలయ ప్రవేశం చేసి ప్రదక్షిణ పూర్వకంగా స్వామిఅమ్మవార్లకు పట్టు వస్త్రాలను సమర్పించారు. కాగా ఎంతో చారిత్రక ప్రసిద్ధి పొందిన శ్రీశైలక్షేత్రంలో ఎందరో చక్రవర్తులు, రాజులు, రాజకుటుంబీకులు మొదలైన వారు ఆయా ఉత్సవ సందర్భాలలో శ్రీ స్వామి అమ్మవార్లకు పట్టువస్త్రాలను సమర్పించేవారని ప్రతీతి. ఈసంప్రదాయాన్ని అనుసరించే రాష్ట్ర ప్రభుత్వం ఏటా మహాశివరాత్రి మరియు దసరా మహోత్సవాలలోనూ శ్రీ స్వామిఅమ్మవార్లకు పట్టువస్త్రాలను అనవాయితీగా సమర్పిస్తోంది.

రావణ వాహనంపై.. శ్రీస్వామిఅమ్మవార్లు..!

శ్రీశైలంప్రాజెక్టు, పిబ్రవరి12, ప్రభాతవార్త
మహాశివరాత్రిని పురస్కరించుకొని నవాహ్నిక దీక్షతో పదకొండు రోజులపాటు నిర్వహింపబడే మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు అయిదవరోజు శ్రీస్వామిఅమ్మవార్లకు విశేషపూజలు జరిపించబడ్డాయి. తరువాత యాగశాల యందు శ్రీ చండీశ్వరస్వామికి ప్రత్యేక పూజాదికాలు జరిపించబడ్డాయి. అనంతరం లోక కల్యాణం కోసం జపాలు, పారాయణలు చేయబడ్డాయి. అనంతరం మండపారాధనలు, పంచావరణార్చనలు, జపానుష్ఠానాలు, నిత్యహవనాలు, రుద్రహోమం కార్యక్రమాలు శాస్త్రం ప్రకారంగా జరిపించబడ్డాయి.

రావణ వాహనంపై శ్రీస్వామిఅమ్మవార్లు :
ఈ బ్రహ్మోత్సవాలలో నిర్వహించబడే వాహనసేవలలో భాగంగా గురువారంనాడు సాయంకాలం శ్రీస్వామి అమ్మవార్లకు వాహనసేవ జరిపించబడింది. ఈ సేవలో శ్రీస్వామిఅమ్మవారి ఉత్సవమూర్తులను అక్కమహాదేవి అలంకార మండపంలో రావణ వాహనంపై వేంచేబు చేయించి ప్రత్యేక పూజాదికాలు నిర్వహించారు. తదుపరి ఆలయ రాజగోపురం నుండి వెలుపలకు తొడుకోని వచ్చి గంగధర మండపం నుండి ప్రధాన వీధులలో గ్రామోత్సవం నిర్వహించారు. రావణ వాహనంపై దర్శనమివ్వడంతో భక్తులు శివనామస్మరణంతో కన్నులారా వీక్షించి తరించారు. గ్రామోత్సవంలో శ్రీశైలదేవస్థానం ధర్మకర్తల మండలి అధ్యక్షులు పి. రమేష్‌నాయుడు, ఈవో యం. శ్రీనివాసరావు దంపతులు, అధికారులు, భక్తులు పాల్గొన్నారు. గ్రామోత్సవంలో నాదస్వరం, కోలాటం, చెక్కభజన, రాజ భటులవేషాలు, కేరళ చండీమేళం, కొమ్ముకొయ్య

నృత్యం, ముంబాయ్ డోల్ ధేష్, కాళికా నృత్యం, జానపద పగటి వేషాలు, నందికోలుసేవ, గొరవనృత్యం, తప్పెటచిందు, బీరప్పడోలు, నందికోలసేవ, ఢమురకం, తదితర కళారూపాలను గ్రామోత్సవంలో పాల్గొన్నారు.

శ్రీశైల మల్లన్న చెంత..భక్త జనసంద్రం..!

- తడోపా తండాలుగా.. తరలివస్తున్న భక్త జనసందోహం..
- నల్లమల్ల నడకదారులన్ని.. శివ నామస్మరణం
- భక్తులతో కిక్కిరిసిపోత్తున్న శ్రీగిరి క్షేత్రం..!

2లో

భక్తుల

శివ నామస్మరణం నల్లమల్ల నడక మార్గం అంతా మారుమ్రోగుతుంది. ఓం నమ:శివయా, ఓం నమ:శివయా అంటూ జనసంద్రం శ్రీశైలం మల్లన్న చెంతకు తండోపా తండాలుగా భక్త జనసందోహం తరలివస్తున్నారు. భక్తి పారవశ్యంతో అలరారుతోంది. శ్రీస్వామిఅమ్మవార్ల ఉభయ దేవాలయాలను కనువిందు చేసే విధంగా పుష్పాలతో ముస్తాబు చేసారు. చికటి పడితే మల్లన్న క్షేత్రం విద్యుత్ కాంతులతో మిరుమిట్లు గోలుపుతుంది. నల్లమల్ల నడకదారులన్ని శివ నామస్మరణంతో ప్రజ్వరిల్లుతున్నాయి. ఇల కైలాసమైన శ్రీగిరి క్షేత్రంలో మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు వైభవంగా కొనసాగుతున్నాయి.

శ్రీశైలంప్రాజెక్టు, పిబ్రవరి12, ప్రభాతవార్త
హరహర మహదేవా శంభో శంకరా అన్న నినాదంతో పరుగుపరుగున క్షేత్రంకు చేరుకుంటున్నారు. నడక దారి మార్గలన్ని...

కోరిన కోర్కెలు తీర్చే శ్రీపంచలింగేశ్వరుడు

– 15 నుండి ఉత్సవాలు ప్రారంభం

ఆస్పరి, ఫిబ్రవరి 12, ప్రభాతవార్త:

మండల పరిధిలోని బిణిగేరి గ్రామ సమీప కొండల్లోని శ్రీగిరి క్షేత్రం అద్యాత్మికంగా మారింది. కోరిన కోర్కెలు తీర్చే దేవుడిగా శ్రీపంచలింగే శ్వరుడు వెలుగోందు తున్నారు. అయితే ఈ పంచలింగేశ్వరుడు మహి మలతో పాటు ఐశ్వర్యం, ఆరోగ్యం, జ్ఞానం, మోక్షం, సంతానం కలి గించేవారని పూర్వపెద్దలు చెబుతున్నారు. శ్రీగిరి క్షేత్రంలో మూడున్నర అడుగుల ఎత్తులో నవగ్రహాలను ఎక్కడ లేని విధంగా సతీసమేతంగ వాఆనాలపై ప్రత్యేక మంటపాల్లో నిర్మించబడింది. ఈ నెల 15 నుండి 18వ తేదీ వరకు శివరాత్రి మహోత్సవాలు అంగరంగ వైభవంగా నిర్వహించనున్నట్లు ఆలయ నిర్వాహకులు శ్రీనివాసనాయన, గ్రామ పెద్దలు తెలిపారు. ఈ ఉత్సవ వివరాలు ఇలా ఉన్నాయి. 15న ఉదయం 8 గంటలకుసహస్ర గరిక పుష్ప సాఇత్య గణపతి హోమం, మధ్యాహ్నం 2 గంటల నుండి శ్రీకామేశ్వరీ పరమేశ్వరుల ఉత్సవ మూర్థులను బిణిగేరి గ్రామంలోని రామిరెడ్డి భరత్‌చంద్రారెడ్డి ఇంటి నుండి పల్లకిలో బీరప్ప డోలులు భాజ భజంత్రీలతో నందికోలు, భూచక్రపు గొడుగులు, కంచుదివిటి, గడ స్థంభంతో బయలుదేరి గ్రామోత్సవం జరుపుకొని శ్రీగిరి క్షేత్రం చేరుకుంటుంది. రాత్రి 9 గంటలకు శ్రీపంచలింగేశ్వరస్వామి నాటక కళామండలి వారి ఆధ్వర్యంలో పంచమాంకములు నాటక ప్రదర్శన రాత్రి 12 గంటలకు లింగోద్భవ సమయమున శ్రీగిరి జ్యోతి దర్శనం జరుగుతుందన్నారు. అనంతరం అభిషేకాలు నిర్వహిస్తారు. 16న రాత్రి ఒంటి గంటలకు అభిషేకం, తెల్లవారుజామున 4గంటలకు గంగపూజ, గురుబిడ్డలకు కంకణాధారణ, ఉదయం ఆరు గంటలకు రుద్ర హోమము, ఉదయం 11.15కు మేషలగ్నం నందు శ్రీకామేశ్వరీ పరమేశ్వరుల కళ్యాణం, 12.30 కు చిగిలి గ్రామానికి చెందిన నగలింగయ్య స్వామి వారిచే వీరభద్రస్వామి వేసాధారణ ఉంటుందన్నరు. మధ్యాహ్నం 2 గంటలకు భక్తులు గండా దీపం, 3 గంటలకు అంబలిప్రసాదం వితరణ, సాయంత్రతం 4 గంటలకు కామేశ్వరీ సహిత శ్రీపంచలింగేశ్వరస్వామి ఉత్సవ విగ్రహాములతో గంధముతో పల్లకోత్సవం, అత్యంత వైభవంగా నిర్వహిస్తారు. రత్రి 8 గంటలకు సాఆ స్వామివార్ల ఉయ్యలసేవా, 9 గంటలకు గొల్ల లక్ష్మన్న యాదవ్ ఆధ్వర్యంలో ధుర్యోదన మాయసభ నాటక ప్రదర్శన, 17న మంగళవారం ఉదయం 5 గంటలకు శ్రీపంచలింగేశ్వరస్వావికి అభిషేకం, శ్రీమహాగణపతి లలితాహోమం, తీర్థప్రసాదాలు అందజేస్తారు. రాత్రి 9 గంటలకు శ్రీకరెన్న మాధవయ్య హార్మోనిస్టు చనుగొండ్ల వారి ఆధ్వర్యంలో పంచమాంకములు నాటక ప్రదర్శన జరుగుతుందన్నారు. 18న స్వామివారి ఆలయంలో ప్రత్యేక పూజలు, 7 గంటల నుండి న్యూకేటగిరి విభాగం అంతరాష్ట్ర స్థాయి రాతి దూలం పోటీలు ఉంటాయని తెలిపారు. నాలుగు రోజుల పాటు జరిగే ఉత్సవాలకు గ్రామ చుట్టుప్రక్కల ప్రజలే కాకుండా తెలంగాణ, కర్ణాటక నుండి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి మొక్కులు తీర్చుకుంటారు. అలయాలను అంగరంగ వైభవంగా అలంకరించారు.

నేతలు.. భూ మేతలు..!

- పట్టణంలో పేట్రేగిపోతున్న కబ్జాదారులు
- తప్పుడు పత్రాలు సృష్టించి ఇక్కట్లు
- వాటితోనే విక్రయానికి అడ్వాన్సులు..
- లబోదిబోమంటున్న యజమానులు, కొనుగోలుదారులు
- పెరుగుతున్న తగాదాలు.. దాడులు
- మిలటరి కాలనీలో పట్టా భూములపై రియల్ మాయగాళ్లు
- పట్టా మార్పిడిలో గత అధికారులకు కాసుల వర్షమా..?
- కబ్జా రాయుళ్లు పై చర్యలకు వెనుకడుగు..?
- పాలకులు మారినా మారని కబ్జాలు..?

గూడు లేని పేద వాడికి గత రాష్ట్ర ప్రభుత్వం.. గూడు నిర్మించుకునేందకు ప్రభుత్వ స్థలం ఇవ్వాలని నిర్ణయించుకుంది. అయితే ఎమ్మిగనూరు పట్టణంలో ప్రభుత్వ భూములు ఎక్కడెక్కడ ఉన్నాయో పూర్తి నివేదిక ఇవ్వాలని అప్పటి రెవిన్యూ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. దీంతో రెవిన్యూ అధికారులు మిలటరి కాలనీ, శివన్న నగర్, ఉప్పర కాలనీలను గుర్తించి సర్వే నంబర్లతో పాటు, మ్యాప్ ను కూడ అందచేశారు. దీంతో అప్పటి రాష్ట్ర ప్రభుత్వం నిరు పేద కుటుంబాలను గుర్తించి రెండు సెంట్ల పట్టా భూమిని ఒక్కొక్కరికి అందచేశారు. దాదాపు ఇలా మిలటరి కాలనీ, శివన్న నగర్, ఉప్పర కాలనీ మొత్తం కలిపితే దాదాపు వేల సంఖ్యలో పట్టాలు మంజూరు చేసినట్లు సమాచారం. అయితే ఈ పట్టా భూములపై కొంతమంది రియల్ మాయగాళ్లు కన్నేసి.. దాదాపు "వందకు.. పైగా పట్టాలు కబ్జా చేసినట్లు బాధితులు ముందుకు వచ్చి వారి గోడును వినిపిస్తున్న దృశ్యాలే ఇందుకు సాక్ష్యంగా చెప్పవచ్చు.

ఎమ్మిగనూరు ప్రభాతవార్త :

పట్టా భూములపై..రియల్ మాయగాళ్లు..!
ఎమ్మిగనూరులో కబ్జారాయుళ్లు పేట్రేగిపో తున్నారు. ఖాళీ జాగా కనిపిస్తే చాలు పాగా వేస్తున్నారు. పైసా పైసా కూడబెట్టి జాగ కొను క్కుంటే అక్రమార్కులు భయపెట్టి గుంజు కుంటున్నారని, లేదంటే వారు చెప్పిన ధరకు విక్రయించాలని బెదిరిస్తున్నారని బాధితులు వాపోతున్నారు. మధ్యతరగతి వర్గాలు ఆడ పిల్లల పెళ్లి కోసమే..

• వివరాలు 2లో

భక్తులందరికీ ప్రశాంతంగా.. మల్లన్న దర్శనం

- : భక్తుల రద్దీకి తగ్గట్లు సమగ్ర సదుపాయాలు
- : ఫిబ్రవరి 13 నుండి16 తేదీల్లో టోల్‌గేట్ రుసుము మినహాయింపు
- : 24 గంటల ప్రయాణ రాకపోకలకు అనుమతి జిల్లా కలెక్టర్

శ్రీశైలం ప్రాజెక్ట్ ఫిబ్రవరి 12, ప్రభాతవార్త :
మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల సందర్భంగా రోజురోజుకూ పెరుగుతున్న భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని విస్తృత స్థాయిలో మౌలిక సదుపాయాలు కల్పించి, భక్తులు ప్రశాంతంగా స్వామి, అమ్మవార్ల దర్శనం చేసుకునేలా అన్ని చర్యలు చేపట్టినట్లు జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి తెలిపారు. గురువారం దేవస్థానం కమాండ్ కంట్రోల్ రూమ్‌లో జిల్లా ఎస్పీ సునీల్ షౌరాణ్‌తో కలిసి ఆమె పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, బ్రహ్మోత్సవాల ప్రారంభమైన నాటి నుండి ఇప్పటివరకు 2,59,050 మంది భక్తులు స్వామి, అమ్మవార్ల దర్శనం చేసుకున్నారని తెలిపారు. నిన్న ఒక్కరోజే 69 వేల మంది భక్తులు దర్శనం చేసుకోగా, బుధవారం రాత్రి శివస్వాములు అధిక సంఖ్యలో దర్శనానికి హాజరయ్యారని చెప్పారు. నడకదారిన కైలాస మార్గం ద్వారా అధిక సంఖ్యలో భక్తులు ఆలయానికి చేరుకున్నారని వివరించారు. రానున్న రెండు రోజుల్లో భక్తుల రద్దీ మరింత పెరిగే అవకాశం ఉన్నందున అదనపు ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. భక్తులకు కల్పిస్తున్న సదుపాయాలను నిరంతరం పర్యవేక్షిస్తూ అవసరమైన సూచనలు జారీ చేస్తున్నామని కలెక్టర్ పేర్కొన్నారు. పాతాళగంగ

వద్ద పుణ్యస్నానాల కోసం వచ్చే భక్తులకు స్నాన ఘట్టాల వద్ద సమగ్ర సదుపాయాలు కల్పిస్తున్నామని తెలిపారు. మహాశివరాత్రి రోజున ఏపీఎస్‌ఆర్టీసీ తరఫున 1,800 బస్సులు, తెలంగాణ రాష్ట్రం నుండి 1,000 బస్సులు, ఇతర ప్రాంతాల నుండి మొత్తం 3,000 బస్సులు ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. ఈ బస్సుల కోసం ప్రత్యేక పార్కింగ్ ప్రదేశాలు గుర్తించి, పార్కింగ్ సమస్యలు తలెత్తకుండా చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. ఫిబ్రవరి 13, 14, 15, 16 తేదీల్లో టోల్ గేట్ల వద్ద రుసుము మినహాయింపు కల్పించినట్లు ప్రకటించారు. రాత్రివేళల్లో కూడా నిరంతర రవాణా సౌకర్యం అందుబాటులో ఉంటుందని తెలిపారు. భక్తుల క్యూలైన్లలో తాగునీటి సదుపాయంతో పాటు చిన్నారులకు పాలు, బిస్కెట్లు పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వం చేపడుతున్న చర్యలకు, భద్రతా ఏర్పాట్లకు భక్తులు సహకరించాలని జిల్లా కలెక్టర్ విజ్ఞప్తి చేశారు.

మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలకు.. యాగంటి ముస్తాబు

: 14 నుంచి 18 వరకు బ్రహ్మోత్సవాలుచురుకుగా క్యూ లైన్ , చలువపందిళ్ల ఏర్పాట్లు

బనగానపల్లె, ఫిబ్రవరి 12 ప్రభాతవార్త :

మండలంలోని ప్రముఖ శైవక్షేత్రం యాగంటి శ్రీ ఉమా మహేశ్వర స్వామి దేవస్థానం లో బ్రహ్మోత్సవాలకు సిద్ధమవుతోంది. ఈ మేరకు పెద్ద సంఖ్యలో తరలిరానున్న భక్తుల కోసం క్యు లైన్లను, ఎండవేడికి ఇబ్బంది పడ కుండా చలువ పందిళ్ల ఏర్పాటు చురుకుగా జరుగుతున్నాయి. ఇక బ్రహ్మోత్సవాల సమయంలో దేవస్థానం దేదీప్యమానంగా వెలుగొందేలా విద్యుత్తు దీపాలంకరణ చేపట్టారు. రోడ్ల భవనాల శాఖ మంత్రి బీసీ జనార్దనరెడ్డి సొంత నిధులతో భక్తులకు ఉచిత లడ్డులను పంపిణీ చేయనున్నారు. మహాశివరాత్రి రోజున మంత్రి ఆదేశాల మేరకు వాహనాలకు టోల్ ఫ్రీ కల్పిస్తున్నారు. ఈ సందర్భంగా ఆలయ ఈవో డి పాండురంగారెడ్డి చైర్మెన్ బండి మోళీశ్వర రెడ్డిలు మాట్లాడుతూ మహా శివరాత్రి సందర్భంగా ఈ నెల 14నుంచి 18 వరకు ఐదు రోజుల పాటు జరిగే ఉత్సవాలకు ఏర్పాట్లు పూర్తయ్యాయని అన్నారు. 14న ఆదివారం ధ్వజారోహణంతో ఉత్సవాలు ప్రారంభమవుతాయన్నారు. తొలిరోజు ఉదయం 5 గంటలకు మహన్యాస పూర్వక రుద్రాభిషేకాలు, కుంకుమార్చన , సహస్ర నామావళి కార్యక్రమాలు సాంప్రదాయ బద్దంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. 15 వ తేదీ రాత్రి 12 గంటలకు లింగోద్భవ కాల ప్రత్యేక పూజా కార్యక్రమాలు, తెల్లవారు

జామున 4 గంటలకు శ్రీ ఉమామహేశ్వరస్వామి వార్ల కళ్యాణోత్సవం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అదే రోజు రాత్రి రెలా రెలా సాంస్కృతిక కార్యక్రమాలు ఉంటాయన్నారు. 16 న నందికోల ఉత్సవం, 17న రథోత్సవం ఉంటాయన్నారు. 18న శివదీక్ష విరమణ, పూర్ణాహుతి, నాగవల్లి, వసంతోత్సవం, తెప్పోత్సవం సాయంత్రం 4 గంటలకు ధ్వజ అవరోహణము కార్యక్రమాలతో శివరాత్రి బ్రహ్మోత్సవాలు ముగుస్తాయన్నారు.

మహిమాన్వితమైన యాగంటి క్షేతం : ఎర్రమల కొండల్లో వెలిసిన ఉమామహేశ్వర స్వామి సన్నిధికి కార్తీక మాసం, శివరాత్రి సందర్భంగా వేలాది మంది భక్తులు వస్తుంటారు. యాగంటి బసవేశ్వరుడు అంతకంతకు పెరుగుతాడని భక్తుల విశ్వాసం. ఇక్కడి ఉమామహేశ్వర స్వామి స్వయంభువు. శిలగా ఉమామహేశ్వరుడు దర్శనమిస్తాడు. తూర్పు చాళుక్యుల కాలంలో గర్భగుడిని, ఆలయ రాజగోపురాన్ని హరిహర బుక్కరాయల కాలంలో నిర్మించినట్లు చారిత్రక ఆధారాలు ఉన్నాయి. యాగంటి క్షేత్రంలో కాకులు కనిపించవు. దీని వెనుక ఒక పౌరాణిక కథ ఉంది. ఎర్రమలలోని ఓ గుహలో అగస్త్య మునీశ్వరుడు తపస్సు చేసేవాడు. ఆయనకు తపోభంగం చేసేందుకు కాకాసురుడు అనే రాక్షసుడు వేలాది కాకులను పంపించాడు. ఇది గమనించిన అగస్త్యుడు యాగంటి పరిసర ప్రాంతాల్లో కాకులు సంచరించకూడదని శపించాడు. ఆ కారణం వల్లే ఈ క్షేత్ర పరిధిలో కాకులు కనిపించవని అంటారు.

నానాటికి పెరుగుతున్న భక్తుల రద్దీ :
ఒకప్పుడు శివరాత్రి పండుగ సందర్భంగానిర్వహించే బ్రహ్మోత్సవాలకు కేవలం కర్నూలు జిల్లాపరిధిలోని వారే వచ్చే వారు. ప్రస్తుతం నిత్యం ఏపీలోని వివిధ జిల్లాల నుంచి, వివిధ రాష్ట్రాల నుంచి అలాగే తెలంగాణ నుంచి కూడా పెద్దసంఖ్యలో భక్తులువస్తున్నారు.

అన్నప్రసాద వితరణకు అన్నసత్రాలు సిద్ధం :
మహాశివరాత్రి సందర్భంగా విచ్చేసి భక్తుల సేవలో తరించేందుకు సిద్ధంగా ఉన్నాయి భక్తులకు భోజన వసతికి సంబంధించి శ్రీ ఉమామహేశ్వరస్వామి నిత్యాన్నదానసంస్థ, ఉమామహేశ్వర రెడ్ల అన్నదాన సంస్థ, ఆర్యవైశ్య నిత్యాన్నదాన సంస్థ, గాయత్రి బ్రాహ్మణ అన్నదాన సంస్థ, బసవన్న గోశాల బసవేశ్వర నిత్యాన్నదాన సంస్థలు భక్తులకు భోజన వసతిని కల్పిస్తున్నాయి.

శాసనమండలి ప్యానల్ స్పీకర్‌గా.. బీటీ.నాయుడు

ఆదోని ఫిబ్రవరి 12 ప్రభాతవార్త :
ఆంధ్రప్రదేశ్ శాసన మండలి 49వ బడ్జెట్ సమావేశాల సందర్భంగా శాసనమండలి ప్యానల్ స్పీకర్‌గా ఎమ్మెల్సీ బీటీ.నాయుడు మరోసారి నియమితులయ్యారు. బడ్జెట్ సమావేశాల్లో రెండవ రోజు గురువారం మండలి చైర్మన్ కొయ్యే మోషేన్ రాజు సభలో అధికారిక ప్రకటన చేశారు. ఎమ్మెల్సీ బిటి నాయుడు ప్రివిలైజ్ కమిటీ చైర్మన్ గా ఉంటూ మరోసారి శాసనమండలి పానల్ స్పీకర్గా ప్రకటించడంతో టిడిపి నాయకులు కార్యకర్తలు, బీటీ అభిమాన మిత్ర బృందం సకరప్ప, నాగరాజ్ స్వామి, హుస్సేన్ భాష, నటరాజ్, కుమార్, గోపి, శీన హర్షం వ్యక్తం చేస్తున్నారు. పార్టీకి విధేయుడుగా, నిబద్ధతతో పార్టీ కోసం అహర్నిశలు పాటుపడుతున్న ఎమ్మెల్సీ బీటి నాయుడు రాబోవు రోజుల్లో మరిన్ని పదవి బాధ్యతలు చేపట్టాలని కోరుకుంటున్నారు.

కార్మికుల పొట్ట కొట్టి కార్పొరేట్ సంస్థలకు ఊడిగం చేస్తున్న ప్రభుత్వాలు..

– దేవనకొండలో దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె విజయవంతం

దేవనకొండ, ఫిబ్రవరి 12, ప్రభాతవార్త; కార్మిక, రైతు, కూలీల ప్రయోజనాలను పణంగా పెట్టి కార్పొరేట్ సంస్థలకు లాభాలు పెంచడమే లక్ష్యంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పేదలను కొట్టి పెద్దలకు విందు భోజనం పెడుతున్నాయని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కె.మద్దిలేటిశెట్టి, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు బి.వీరశేఖర్‌లు అన్నారు. గురువారం దేశవ్యాప్తంగా దుర్మార్గమైన లేబర్ కోడ్‌ల రద్దు, గ్రామీణ ఉపాధి హామీ పథకం కాపాడుకుఏందుకు, కనీస వేతనాలు, రైతుల గిట్టుబాటు ధరలపై కేంద్ర కార్మిక సంఘాలు ఇచ్చిన పిలుపు మేరకు మండలకేంద్రమైన దేవనకొండలో గురువారం చేపట్టిన బంద్ విజయవంతమయ్యింది. దేవనకొండలోని పోలీస్‌స్టేషన్ నుంచి బస్టాండు వరకు కార్మికులు, కూలీలు, రైతులు, స్కీం వర్కర్ల ఆధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా కార్మిక, రైతు వ్యతిరేక విధానాలకు నిరసనగా పెద్ద ఎత్తున ప్రభుత్వాలకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు బస్టాండులో కార్మిక సంఘం నాయకులు నరసారావు, అశోక్‌ల అధ్యక్షతన ఈ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజా, శ్రమశక్తిని, ప్రజా సంపదను కొద్దిమంది కార్పొరేట్ శక్తులకు దోచి పెడుతున్నాయన్నారు. లేబర్ కోడ్‌లను రద్దు చేయాలని, కార్మికులకు కనీస వేతనాలు అందించేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యమంలో రైతు, వ్యవసాయ కూలీలు, కార్మిక, రైతు, యువజన, విదా ర్థి సంఘాల నాయకులు మాధవకృష్ణ, మహబూబ్‌బాషా, బజారి, కందప్ప, రాజశేఖర్, కృష్ణ, భాస్కర్, బడేసాహెబ్, కేపీ రాముడు, సుధాకర్, రవీంద్ర, మహీంద్ర, నాగేంద్ర, రాజన్న, బలరాముడు, సూరి, అనిల్, నాగరాజు, జ్యోతిలక్ష్మి, మాబున్నీ, లక్ష్మీదేవి, సరోజ, మంగమ్మ, విజయలక్ష్మి, తులసి, రాధ, ఈన, వెంకటలక్ష్మి, యూసుఫ్, వీరేం ద్ర, కృష్ణ, భాస్కర్, దుబ్బన్న, నరేష్, రాముడు, బాషా తదితరులు పాల్గొన్నారు.

ఏకీకృత కుబుంబసర్వేను సత్వరమే పూర్తిచేయాలి

పగిడ్యాల, ఫిబ్రవరి 12, ప్రభాతవార్త : ఏకీకృత కుటుంబసరేక్ ్షను సత్వరమే పూర్తిచేయాలనీ ఆత్మకూరు డిఎల్‌డిఓ అన్వరాబేగం సచివాయాల సిబ్బందికి ఆదేశాలు జారీచేశారు. గురువారం డిఎల్‌డిఓ పగిడ్యాల మండలంలోని నెహ్రూనగర్ గ్రామ సచివాలయం-1, నెహ్రూనగర్ గ్రామసచివాలయం -2,, ప్రాతకోట గ్రామసచివాలయం -1, ప్రాతకోట గ్రామ సచివాలయం -2, పగిడ్యాల గ్రామ సచివాలయం -1, పగిడ్యాల గ్రామ సచివాలయం -2,పగిడ్యాల మండల అభివృద్ధి కార్యాలయం గురువారం డిఎల్‌డిఓ అకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా డిఎల్‌డిఓ మాట్లాడుతూ ఏకీకృతసర్వే, ఇంటిపన్ను వసూళ్లుచేయడంలో పగిడ్యాల మండలం చాలా వెనకబడివుందనీ, కావున సత్వరమే పూర్తియాలనీ గ్రామ సచివాయాల సిబ ్బందికి ఆదేశాలు జారీచేశారు. ఎంపిడిఓ శ్రీమతి సుమిత్రమ్మ, డిప్యూటీ ఎంపిడిఓ అబ్బుర్ రహీం, ఎంఎస్ఓ మన్సూర్‌భాష పాల్గొన్నారు.

రంజాన్ ఉపవాస క్యాలెండర్ అవిస్కరణ

నంద్యాల, ఫిబ్రవరి 12, ప్రభాతవార్త ప్రతినిధిః ముస్లింలకు అత్యంత పవిత్రమైన రంజాన్ మాసం సందర్భంగా నంద్యాల జిల్లా ఇమాముల సంఘం అధ్యక్షులు అంజద్ బాష సిద్దికి ఆధ్వర్యంలో రంజాన్ ఉపవాస టైం టేబుల్ (క్యాలెండర్)ను ఘనంగా అవిస్కరించారు. పవిత్ర రంజాన్ మాసంలో ఉప వాస దీక్షలు (రోజా) పాటించే భక్తులకు సెహ్రీ మరియు ఇఫ్తార్ సమయాల పట్ల స్పష్టతనిచ్చేందుకు ఈక్యాలెండర్‌ను రూపొందించినట్లు ప్రతినిధులు తెలిపారు. జిల్లాలోని భౌగోలిక పరిస్థితులను బట్టి ఖచ్చితమైన సెహ్రీ ముగింపు మరియు ఇఫ్తార్ ప్రారంభ సమయాలను ఇందులో పొందుపరిచారు. పవిత్రతః రంజాన్ మాసం కేవలం ఉపవాసానికే పరిమితం కాకుండా ప్రార్థనలు, దానధర్మాలు మరియు క్రమశిక్షణతో కూడిన జీవనానికి నిదర్శనమని ఇమాములు పేర్కొన్నారు.

పుణ్యఫలంః ఈనెలలో చేసే ప్రతి మంచి పనికి అల్లాహ్ డెబ్బై రెట్లు అధిక పుణ్యఫలాన్ని ప్రసాదిస్తారని పేదలకు సాయం చేస్తు భక్తిశ్రద్ధలతో గడపాలని వారు పిలుపునిచ్చారు. ముస్లిం సోదరులందరు ఈక్యాలెండర్ ఆధారంగా సమయపాలన పాటిస్తు పవిత్ర రంజాన్ మాసం యొక్క పూర్తి పుణ్యఫలాన్ని పొందాలని కోరారు. జిల్లా ఇమాముల సంఘం అధ్యక్షులు అంజద్ బాషా సిద్దికి, హఫీజ్ అబ్దుల్ సలాం హఫిజ్ ఇంతియాజ్ మౌలానా, అబ్దుల్ రౌఫ్ మౌలాన అబ్దుల్ కలాం, మౌలాన అబ్దుల్ మన్సూర్ ఖాజా వుశేన్, రజాక్, అబ్దుల్ రహిమాన్, అబ్దుల్ మజీద్ తదితర మత పెద్దలు పాల్గొన్నారు.

తిరుమల లడ్డు దోషులను కఠినంగా శిక్షించాలి

కర్నూలు విద్య, ఫిబ్రవరి 12, ప్రభాతవార్తః కలియుగ ప్రత్యేక్షడైన శ్రీవెంకటేశ్వరస్వామి నివేదించే ప్రసాదాలను కల్తీనెయ్యితో తయారు చేయడం ఘోర అపచారమని ఆంధ్రప్రదేశ్ బ్రహ్మణ సంక్షేమ సమాఖ్యరాష్ట్ర మాజీ అధ్యక్షులు ఎన్ వెంకటరామరాజు పేర్కొ న్నారు.తిరుమల లడ్డుతో సహా ఇతర దేవాలయాల్లో ప్రసాదాలకు కల్తీనెయ్యి వినియో గించడం అత్యంత దురదృష్ట కరమని రామరాజు తెలిపారు. ఘోర అపచారాలు మళ్లీ పునరావృతం కాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడును ఏపీ బ్రహ్మణ సంక్షేమ సమాఖ్య తరుపున కోరారు.

టీడీపీ ప్రభుత్వంతోనే అభివృద్ధి

దేవనకొండ, ఫిబ్రవరి 12, ప్రభాతవార్త; గత వైసీపీ ప్రభుత్వంలో రాష్ట్రాన్ని అభివృద్ధి తుంగలో తొక్కిందని, టీడీపీ ప్రభుత్వంలో రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తుందని వెనుకబడిన ఆలూరు నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తూ దేవనకొండ మండల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారిస్తామని ఆలూరు టీడీపీ ఇన్‌చార్జి వైకుంఠం జ్యోతి, రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ వైకుంఠం శివప్రసాద్ అన్నారు. నాబార్డు ఆర్థిక సాయంతో అపార్డు స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో మంజూరు చేసిన రూ.15 లక్షల నిధులతో దేవనకొండ సంతమార్కెట్ నిర్మాణానికి వారు భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా ఎంపీటీసీ ఆకుల వీరేష్ ఘన స్వాగతం పలికి పూలమాలతో, శాలువాతో సన్మానం చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆలూరు నియోజకవర్గ అభివృద్ధికి రూ.220 కోట్లు మంజూరు చేశారన్నారు. కూటమి ప్రభుత్వం రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తుందన్నారు. దేవనకొండ మండలంలో రూ.2.50 కోట్లతో సీసీ రోడ్ల నిర్మాణాలు జరుగుతున్నట్లు పేర్కొన్నారు. 5 గ్రామ సచివాలయాల పరిధిలో హెల్త్ క్లీనిక్‌లు, సచివాలయ భవన నిర్మాణ పనులు జరుగుతున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ జోయతి, పంచాయతీరాజ్ ఏఈ ఉదయ్, ఇన్‌చార్జి డిప్యూటీ ఎంపీడీఓ రాముడు, ఆలూరు మార్కెట్‌యార్డ్ చైర్మనన్‌వెంకటేశ్వర్లు, వైస్ చైర్మన్ మల్లేపల్లి రంగడు, సొసైటీ చైర్మన్ రాజశేఖర్‌గౌడ్, టీడీపీ మండల కన్వీనర్ విజయభాస్కర్‌గౌడ్, టీడీపీ సీనియర్ నాయకులు ఉచ్చిరప్ప, గ్రామ సర్పంచ్ రంగలక్ష్మీ భర్త మాల బండ్లయ్య, ఆలూరు మార్కెట్ యార్డు డైరెక్టర్ సరోజ, కూటమి నాయకులు రామారావునాయుడు, కప్పట్రాళ్ల మల్లికార్జున, బడిగింజల రంగన్న, మల్లికార్జునగౌడ్, రాజాసాహెబ్, వెంకటస్వామిగౌడ్, కిరణ్‌కుమార్, కటిక ఉచ్చిరప్ప, రామాంజనేయులు, లక్ష్మన్న పాల్గొన్నారు.

రన్నర్‌గా నిలిచిన ఆదోని ఆర్ట్స్ కళాశాల జట్టు

ఆదోనిలీగల్, ఫిబ్రవరి 12, ప్రభాతవార్త; కర్నూలు శ్రీ లక్ష్మీ బీపీఎడ్ కళాశాలలో జరిగిన అంతర్ కళాశాలల ఖోఖో పోటీల్లో ఫైనల్ మ్యాచ్‌లో ఎస్ఎంఎల్ డిగ్రీ కళాశాల, ఆదోని ఆర్ట్ స అండ్ సైన్స్ కళాశాల పోటీ పడ్డాయి. ఇందులో ఒక్క పాయింట్ తేడాతో ఎస్ఎంఎల్ డిగ్రీ కళాశాల విజేతగా నిలవగా, ఆదోని ఆర్ ్స అండ్ కళాశాల జట్టు రన్నర్‌గా నిలిచింది. ఈ సందర్భంగా గురువారం ఏర్పాటు చేసిన అభినందన సభలో కళాశాల చైర్మన్ విట్టా సతీష్, కళాశాల కరస్పాండెంట్ దైవాదీనంరెడ్డి జట్టు సభ్యులను అభినందించారు. కళాశాల ప్రిన్సిపాల్ చంద్రశేఖర్ మాట్లాడుతూ ఖోఖో క్రీడల్లో తమ కళాశాల జట్టు రెండో స్థానంలో నిలిచిందని, ఇంకా బాగా ఆడి విజేతలుగా నిలవాలని ఆకాంక్షించారు. కళాశాల పూర్వ ప్రిన్సిపాల్ మురళిమోహన్, ఫిజికల్ డైరెక్టర్ ఎర్రిస్వామి క్రీడాకారులను అభినందించారు.

వైఎస్సార్సీపీ అధినేతను కలిసిన మంత్రాలయం ఎమ్మెల్యే

మంత్రాలయం, ఫిబ్రవరి 12, ప్రభాతవార్త; వైఎస్సార్సీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డిని మంత్రాలయం ఎమ్మెల్యే వై.బాలనాగిరెడ్డి గురువారం కలిశారు. నియోజకవర్గంలోని సమస్యలను వివరించారు. అధికారంలోకి వచ్చిన వెంటనే కార్యకర్తలకు, నాయకులకు పెద్దపీట వేసేలా చూడాలని కోరారు.

కూటమీ ప్రభుత్వంతోనే గ్రామాల అభివృద్ధి సాధ్యం

గోనెగండ్ల, ఫిబ్రవరి 12, ప్రభాతవార్త : రాష్ట్రంలో కూటమీ ప్రభుత్వంలోనే గ్రామీణా ప్రాంతాలు అభివృద్ధి చేందుతున్నాయని మండల టీడీపీ కన్వీనర్ తిరుపతయ్యనాయుడు,టీడీపీ మైనార్టీ సెల్ జిల్లా నాయకుడు బేతాల బడేసాబ్, నజీర్‌సాహెబ్ అన్నారు. గురువారం గోనెగండ్ల వీవర్స్ కాలనీలో రూ.20 లక్షలతో ఏర్పాటుచేయబోతు సీసీరోడ్డు, డ్రైనేజి పనులకు భూమిపూజ పనులకు శ్రీకారం చుట్టారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎమ్మిగనూరు ఎమ్మెల్యే బీవీ జయనాగేశ్వరరెడ్డి,కర్నూలు ఎంపీ బస్తిపాడు నాగరాజు, సహకారంతో గోనెగండ్ల గ్రామంలో సీసీరోడ్డు,డ్రైనేజి పనులు చేపడుతున్నామని తెలిపారు.ఎన్నికల సమయంలో గ్రామ ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు ఈపనులు చేపట్టడం జరిగిందన్నారు.ఇప్పటికే పలు సంక్షేమ కార్యక్రమాలతో ముందుకు వెలుతున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు కాంట్రాక్టర్ షేక్షావలి,తెలుగు యువత మండల అధ్ యక్షుడు ఐరన్‌బండ బాషా,అక్బర్ బాషా,రాంపురం రఫిక్,రమేష్‌నాయుడు, టీడీపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

ఎన్ఎస్ఎస్ శిబిరాలతోనే సేవాదృక్పదం

చాగలమర్రి, ఫిబ్రవరి 12, ప్రభాతవార్తః ఎన్ఎస్ఎస్ శిబిరాలతోనే విద్యార్థుల్లో సేవా దృక్పదం పెరుగుతుందని వాసవీ డిగ్రీ కళాశాల కరస్పాడెంట్ బడిగింజల రఘురాం తెలిపారు. పట్టణ శివారులోని నారాయణపల్లె రస్తాలో శ్రీరామలింగేశ్వరస్వామి ఆలయం వద్ద ఎన్ఎస్ఎస్ శ్రమదాన కార్యక్రమం ఆయన గురువారం ప్రారంభించారు.విద్యార్థులు ఆలయ అవరణలో పిచ్చిమొక్కలు తదితర వాటిని తొలగించి శ్రమదానం పరిసరాలను శుభ్రపరిచారు. కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ సమన్వయకర్త మహేశ్వరయ్య పాల్గొన్నారు.

పథకాల సమాచారాన్ని తెలుసుకునేందుకు ప్రత్యేక యాప్

రుద్రవరం, ఫిబ్రవరి 12, ప్రభాతవార్తః వ్యవసాయశాఖ ద్వారా ప్రభుత్వం అమలుచేస్తున్న పథకాల వివరాల సమాచారాన్ని తెలుసుకునేందుకు ప్రత్యేక డ్రోన్ ఉబరైజషన్ యాప్‌ను మరియు ఏపీఏఐఎంస్ 2.0 అనే యాప్‌లను ఏర్పాటు చేయడం జరిగిందని మండల వ్యవసాయ అధికారి సుమతి తెలిపారు. ఈయాప్‌ను ప్లేస్టోర్ నుండి డౌన్‌లోడ్ చేసుకోవచ్చన్నారు. రైతులు వ్యవసాయ పంటల సమాచారాన్ని, ప్రభుత్వ పథకాల వివరాలు, అధునిక పరికరాలకు సంబంధించిన సమాచారాన్ని తెలుసుకోవడానికి ప్రవేశపెట్టిన ప్రత్యేక యాప్ డౌన్‌లోడ్ చేసుకొని పూర్తి సమాచారాన్ని ప్రత్యేక యాప్ ఎంతో ఉపయోగపడుతుందన్నారు. రైతులకు అవసరమైతే శ్రీరంగాపురం, డి కొట్టాల, మందలూరు, ఆలమూరు, రుద్రవరం గ్రామాల్లో రాష్ట్ర ప్రభుత్వం ద్వారా కిసాన్ డ్రోన్లు అందుబాటులో ఉన్నాయన్నారు. వ్యవసాయ విస్తరణాధికారులు రాజు, ఫహిమా తబస్సుం, రైతు సేవా కేంద్రాల సిబ్బంది, శ్రీకాంత్, దినేష్‌కుమార్, రైతులు పాల్గొన్నారు.

పశువుల పాక దగ్ధం

బండిఆత్మకూరు. ఫిబ్రవరి 12, ప్రభాతవార్తః మండల పరిధిలోని మణికంటాపురం గ్రామంలో గురువారం సాయంత్రం 4గంటల సమయంలో గ్రామానికి చెందిన నాగిరెడ్డి పాడి రైతుకు చెందిన పశువుల ప్రమాదవశాత్తు అగ్నిప్రమాదానికి గురైంది. రూ.2 లక్షలు విలువచేసే రెండు గేదెలు తీవ్రంగా గాయపడ్డాయి. సమాచారం తెలుసుకున్న పశు వైద్యులు సకాలంలో స్పందించి పశువులకు వైద్యం అందించారు. సాయంత్ర సమయం కావడంతో గ్రామ ప్రజలు కూడ మంటలను అదుపులోకి తేవడంతో గేదెలు ప్రాణాలతో బయటపడ్డాయి.

లేబర్ కోడ్‌ల అమలును ప్రతిఘటిస్తాం

హొళగుంద, ఫిబ్రవరి 12, ప్రభాతవార్త; కార్మిక, రైతు, కూలీల ప్రయోజనాలను పణంగా పెట్టి కార్పొరేట్ సంస్థలకు లాభాలు పెంచడమే లక్ష్యంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పేదలను కొట్టి పెద్దలకు విందు భోజనం పెడుతున్నాయని రైతు సంఘం నాయకులు వెంకటేష్ , ఐఎఫ్‌టీయూ నాయకులు సవారప్ప, మునిస్వామి, ఈరన్న, ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు వెంకటేష్, సీపీఐ నాయకులు రంగన్న, వీఆర్ఏ సంఘం జిల్లా ఉపాధ్యక్షులు మల్లయ్య, ఆశావర్కర్ల, అంగన్‌వాడీ టీచర్ల సంఘం ఉద్యోగులు సలోమి, పర్మిల అన్నారు. గురువారం దేశవ్యాప్తంగా లేబర్ కోడ్‌ల రద్దు, గ్రామీణ ఉపాధి హామీ పథకం కాపాడుకునేందుకు, కనీస వేతనాలు, రైతుల గిట్టుబాటు ధరలపై కేంద్ర కార్మిక సంఘాలు ఇచ్చిన పిలుపు మేరకు మండలకేంద్రమైన హొళగుందలో గురువారం చేపట్టిన బంద్ విజయవంతమయ్యింది. ఈ సందర్భంగా కార్మిక, రైతు వ్యతిరేక విధానాలకు నిరసనగా పెద్ద ఎత్తున ప్రభుత్వాలకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజా, శ్రమశక్తిని, ప్రజా సంపదను కొద్దిమంది కార్పొరేట్ శక్తులకు దోచి పెడుతున్నాయన్నారు. లేబర్ కోడ్‌లను రద్దు చేయాలని, కార్మికులకు కనీస వేతనాలు అందించేలా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రజా సంఘాల నాయకులు, ఆటో, హమాలీ, వ్యవసాయ కార్మిక సంఘాల నాయకులు పాల్గొన్నారు.

కూటమి ప్రభుత్వంలో విద్యార్థుల భవిష్యత్తుకు భరోసా

ఆత్మకూరు, ఫిబ్రవరి 12, ప్రభాతవార్త : రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక వైసీపీ ప్రభుత్వంలో పెండింగ్ లో ఉన్న విద్యార్థిని విద్యార్థుల ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు రూ.1,200 కోట్లు విడుదల చేసిన సందర్భంగా గురువారం పట్టణంలోని అంబేద్కర్ విగ్రహం ముందు విద్యాశాఖ మంత్రివర్యులు నారా లోకేష్ చిత్రపటానికి పాలభిషేకం చేశారు ముందుగా ఆత్మకూరు స్పోర్ట్స్ క్లబ్ చైర్మన్ పసిఫిల్ మున్న ఆధ్వర్యంలో విద్యార్థులతో కలిసి, సంబరాలు నిర్వహించారు సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో స్పోర్ట్స్ క్లబ్ చైర్మన్ పస్పిల్ మున్నా మాట్లాడుతూ, పేద విద్యార్థుల కష్టాలను అర్థం చేసుకొని, వారికి అండగా నిలిచి ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను విడుదల చేయడంలో విద్యాశాఖ మంత్రివర్యులు నారా లోకేష్ కి విద్యాపట్ల నిబద్ధతకు నిదర్శనమని అన్నారు. యువ గళం కార్యక్రమంలో ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నెరవేర్చుకుంటూ ముందుకు సాగుతున్న ఆయనపై యువతకు విద్యార్థిని విద్యార్థులకు విశ్వాసం మరింత పెరిగిందన్నారు ఫీజు రీయింబర్స్‌మెంట్ విడుదలతో అనేక మంది విద్యార్థులు విద్యను మధ్యలోనే నిలిపివేయాల్సిన పరిస్థితి నుంచి బయటపడ్డారని, వారి భవిష్యత్తుకు ఈ నిర్ణయం గొప్ప భరోసా కల్పించిందని తెలిపారు. కూటమి ప్రభుత్వం చెప్పింది చెప్పినట్లే చేసి చూపిస్తోందనడానికి ఇది స్పష్టమైన నిదర్శనమని తెలియజేశారు పాఠశాల ప్రధానోపాధ్యాయులు దేవానంద్ కళాశాల అధ్యాపకులు శంకర్ రెడ్డి, జబ్బార్, జయకృష్ణ, శేఖర్ నాగరాజు విద్యార్థిని, విద్యార్థులు, పాల్గొన్నారు.

అత్యాచారము కేసులో ముద్దాయికి జీవిత ఖైది

కోవెలకుంట్ల, ఫిబ్రవరి 12, ప్రభాతవార్త : కోవెలకుంట్ల పట్టణంలో మతిస్థిమితము లేని మహిళలపై అత్యాచారము చేసిన కేసులో ముద్దాయికి కర్నూలు కోర్టు జీవితఖైదీతో పాటు రూ 10000 జరిమాణ విదించినట్లు యస్ఐ మల్లికార్జునరెడ్డి చెప్పారు. అయన తెలిపిన వివరాల మేరకు కోవెలకుంట్ల పట్టణంలో 24:9:2023వ తేదిన తెల్లవారుజామున 2.15నిమిషాల సమయంలో ముద్దాయి దూదేకుల దస్తగిరి కోవెలకుంట్ల పట్టణంలోని బస్టాండులో మతి స్థిమితము లేని మహిళ ఉండగా ఇంటి వద్ద కు తీసుకుని వెళ్లుతానని నమ్మించి రైల్వే స్టేషన్ వద్ద ఉన్న ముళ్ల పొదలల్లోకి తీసుకుని పోయి అత్యాచారము చేసి అక్కడే వదలి వెళ్లాడని చెప్పారు. అయితే ఈమె స్టేషన్ వద్ద రక్తస్రావణములో పడి ఉండటము చూసిన కొందరు ప్రభుత్వం అసుపత్రికి తరలించారని చెప్పారు.గాజుల జహాదున్నీసా పిర్యాదు మేరకు నాటి యస్ఐ షేక్ మౌళాన కేసు నమోదు చేయగా సిఐ హనుమంతునాయక్ దర్యాప్తు చేపట్టారు. అయితే ముద్దాయి కోర్టుకు హాజరు కాకుండా తప్పించుకుని తిరుగుండగా అతని పట్టుకుని రిమాండులో ఉంచి ట్రయల్ నడిపారు. ఎట్టకేలకు కర్నూలు కోర్టు జర్జి లక్ష్మిరాజ్యం విచారణ అనంతరము జీవితఖైదీ వివదిస్తు తీర్పు చెప్పారు.అలాగే రూ 10000 జరిమాణ విదించారు.

విశ్వకర్మ రుణాలకు ధరఖాస్తులు చేసుకోండి

గోనెగండ్ల, ఫిబ్రవరి 12, ప్రభాతవార్త : అర్హులైన వారు కేంద్రప్రభుత్వం అమలు చేస్తున్న విశ్వకర్మ రుణాలకు ధరఖాస్తు చేసుకోవాలని ఎస్‌బీఐ చీఫ్ మేనేజర్ నరేంద్ర బాబు, ఫీల్డ్‌ఆఫీసర్ మధుమనోహర్ కోరారు.గురువారం గోనెగండ్ల ఎస్‌బీఐ బా ్యంక్ దగ్గర విశ్వకర్మ రుణాల కోసం ధరఖాస్తు చేసుకునేవారితో ప్రత్యేక సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా బ్యాంక్ అధికారులు మాట్లాడుతూ విశ్వకర్మ రుణాల కోసం అర్హులైన వారు బ్యాంక్ నందు ధరఖాస్తు చేసు కోవాలని యూనిట్ బట్టి రుణాలు మంజూరు చేస్తామని వారు తెలిపారు.ఇప్పటి వరకు 250 ధరఖాస్తులు వచ్చాయని మరో 60 మందికి రుణాలు పొందే అవకాశం ఉందన్నారు.కావున అర్హులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. బ్యాంక్ సిబ్బంది,మహిళలు,విశ్వకర్మ లబ్ధిదారులు పాల్గొన్నారు.

నేతలు.. భూ మేతలు..!

(మొదటి పేజీ తరువాయి) : పిల్లల చదువు కోసమే కష్టపడి కొనుక్కున్న జాగలో కబ్జాదారులు గద్దల్లా వాలుతున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దీంతో కొందరు మానసికంగా కృంగిపోతుంటే, మరికొందరు ధైర్యం చేసి పోలీసులను ఆశ్రయిస్తున్నారు. ఇటీవల పట్టణంలో కబ్జాలు పెరగడంతో పోలీసులకు ఫిర్యాదులు బాధితులు పెరుగుతున్నాయి. కబ్జారాయుళ్ల ఆగడాలతో పరిణామాలు తీవ్ర రూపం దాల్చుతున్నాయి. భూమి కోనుగోలు దారులు, అమ్మకం దారులు, నిజమైన భూ యజ మానుల మధ్య తగాదాలకు కారణమవుతు న్నాయి. ఈ పరిణామాలు పరస్పరం దాడులకు, హత్యలకు దారితీసే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. అధికార పార్టీ నాయకులను అడ్డుపెట్టుకొని కబ్జాలు.? ప్రజా ప్రభుత్వంలోనూ గత ప్రభుత్వ నేతలు రెచ్చిపోతున్నారు. భూదందాలకు పాల్పడి భారీ సంపాదనకు అలవాటుపడిన వారు ఇప్పటికీ చక్రం తిప్పుతున్నారు. ఎమ్మిగనూరు చుట్టుపక్కల భూములకు డిమాండ్ పెరిగిన నేపథ్యంలో తమ తెలివితేటలను చూపుతున్నారు. అధికార పార్టీ నేతలను కలుపుకొని ఎమ్మిగనూరు మండలంలో పేదలకు పంపిణీ చేసిన పట్టా భూములను కొట్టేయాలని ఎత్తుగడ వేస్తున్నారు. గతంలోనే ఆ భూమి స్వాహాకు యత్నించి విఫలమైన నేపథ్యంలో తాజాగా మళ్లీ పావులు కదుపుతున్నారు. అయితే ఈసారి కీలక నేత ద్వారా అధికారులపై ఒత్తిడి పెట్టి పని పూర్తిచేయాలని చూస్తున్నారు. ఈ భూ వ్యవహారం ఎమ్మిగనూరు నియోజకవర్గంలో చర్చనీ యాంశంగా మారింది.

తప్పుడు పత్రాలు సృష్టించి..! పట్టణంలో కబ్జారాయుళ్ల మోసాలు రోజు రోజుకూ మితిమీరి పోతున్నాయి. ఖాళీ స్థలం కనిపిస్తే చాలు స్థలం పూర్వ వివరాలు సేకరించి, హద్దులు మార్పించి, సంవత్సరాల క్రితమే కొనుగోలు చేసినట్లు తప్పుడు పత్రాలు సృష్టిస్తూ స్థల యజమానుల ఇబ్బందులకు గురిచేస్తున్నారు. అంతేకాదు, కబ్జా చేసిన భూమిని అమ్మకాని పెడుతూ లక్షల్లో అడ్వాన్సులు తీసుకుంటున్నారు. అసలు విషయం బయటికి తెలిశాక ఇటు అసలు భూ యజమానులు, అటు కొనుగోలు దారులు ఇద్దరు లబోదిబోమంటున్నారు. ఎమ్మిగనూరు ప్రాంతంలో కబ్జారాయుళ్ల ఆగడా లకు అడ్డూ అదుపు లేకుండా పోతోందని బాధితులు వాపోతున్నారు.

కబ్జా ఘటనలు..! ఎమ్మిగనూరు పట్టణంలో ఈమధ్య కాలంలో స్మశాన స్థలాన్ని కబ్జా కు గురైనట్లు బాధితులు తమ గోడును కర్నూలు పార్లమెంట్ సభ్యురాలికి విన్నవించుకున్నారు. అందుకు స్పందించిన ఆమె అన్ని శాఖల అధికారులతో చర్చించి కుల సంఘాలకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. అదేవిధంగా మిలటరీ కాలనీలో కొంతమంది వైసీపీ చోటా నేతలు తప్పుడు పత్రాలు సృష్టించి పేదల పట్టాలు కబ్జా చేసినట్లు సోషల్ మీడియా ద్వారా బాధితులు ఆవేదన వ్యక్తం చేశారు. దీంతో వైసీపీ యువ నాయకుడు కర్నూలు పార్లమెంట్ సభ్యురాలి ఆదేశాల మేరకు మునిసిపల్, రెవిన్యూ, సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో పత్రాలను పూర్తి స్థాయిలో తనిఖీలు చేసి బాధితులకు న్యాయం జరిగేలా పోలీసుకు కూడ ఫిర్యాదు చేయడం జరిగింది. ప్రస్తుతం కోతుల బావి దేవాలయం స్థలాన్ని కూడ కొంతమంది చోటా నేతలు భూ కబ్జాలకు పాల్పడి అక్కడ రేకుల షెడ్లు వేసి లక్షల్లో దండుకోవాలని ప్రయత్నం విఫలమైయింది. ప్రతిపక్ష నాయకులు, హిందూ సంఘాల నాయకులు జోక్యం చేసుకొవడంతో భూ నేతలకు మింగుడు పడటం లేదు. ఎమ్మిగనూరు నియోజక వర్గంలో భూ మేతల భూ వ్యవహారం వల్ల చర్చనీయాంశంగా మారింది. మరి అధికారులు స్పందించి బాధితులకు న్యాయం జరిగేలా చూస్తారా..? రాజకీయ నాయకులకు తలోగ్గి చూసి చూడనట్లు వ్యవహరిస్తారా..? అన్నది వేచిచూడాల్సిందే మరి.

శ్రీశైల మల్లన్న చెంత..భక్త జనసంద్రం..!

(మొదటి పేజీ తరువాయి) : కోలహాలంతో కనువిందు చేస్తున్నాయి. ఈ నడక దారులన్ని దాతలచే అన్నప్రసాద వితరణ జరుగుతుంటే, దేవస్థానం ఆధ్వర్యంలో భక్తులకు అవసరమైన వైద్యశిబిరాలు, ఉచిత మంచీనీరు, తదితర సౌకర్యాలను ఏర్పాటు చేసింది.మండుటేండను సైతం లెక్కచేయ కుండా వెంకటాపురం నుండి నట్టడవి మొట్ల మార్గన మల్లన్నను మనస్సులో స్మరించు కుంటూ కైలాసద్వారం వద్దకు చేరుకుంటు న్

లేబర్ కోడ్లు రద్దు చేయకపోతే బిజెపికి పతనం తప్పదు..!

కర్నూలు, ఫిబ్రవరి 12, ప్రభాతవార్త ప్రతినిధి : దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె సందర్భంగా కర్నూల్ నగరంలో ఉదయం 5 గంటల నుండి ఏఐటీయూసీ సిఐటియు ఐఎఫ్ఎస్సి కార్మిక సంఘాల ఆటో యూనియన్ నాయకులు ఆటోలు బంద్ చేస్తూ సమ్మెలో పాల్గొనడం జరిగింది అదే విధంగా అమ్మాయిలు పనులు బహిష్కరించి సమ్మెలో పాల్గొనడం జరిగింది ఉదయం 11 గంటలకు జిల్లా పరిషత్ నుండి ఉద్యోగులు కార్మికులు రైతులు ప్రజాసంఘాల ఆధ్వర్యంలో వేలాది మందితో కలెక్టర్ కార్యాలయం వరకు ప్రదర్శన నిర్వహించి కలెక్టర్ కార్యాలయం ముందు ఏఐటిసి నగర కార్యదర్శి జి చంద్రశేఖర్ సిఐటియు నగర కార్యదర్శి నరసింహులు అధ్యక్షతన ధర్నా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఏపీ రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి ప్రభాకర్ రెడ్డి వృత్తిదారుల సంఘం రాష్ట్ర కార్యదర్శి కె. రామాంజనేయులు, వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి ఆవుల శేఖర్ రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి కే. జగన్నాథం, ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి ఎస్. ము నెప్ప, సిఐటియు రాష్ట్ర కార్యదర్శి ఎం డి.అంజిబాబు ఐ యు టి యు సి జిల్లా కార్యదర్శి ఎం నాగన్న ఐ ఎఫ్ టి యు జిల్లా కార్యదర్శి సురేష్ నాయక్ ఏ ఐ బి ఏ రాష్ట్ర నాయకులు ఈ నాగరాజు బిఎస్ఎన్ఎల్ జిల్లా నాయకులు రామరాజు ఎల్ఐసి యూనియన్ రాష్ట్ర నాయకులు సునీల్ కుమార్ జిఐసి రాష్ట్ర నాయకులు రఘుబాబు శ్రామిక మహిళా ఫోరం రాష్ట్ర నాయకురాలు నిర్మలమ్మ హాజరై ప్రసంగించడం జరిగింది. ఈ సందర్భంగా సిపి రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కె.రామాంజనేయులు మాట్లాడుతూ దేశ సంపదను కొల్లగొడుతున్న కార్పొరేట్ల ప్రయోజనం కోసం ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, బిజెపి ప్రభుత్వం 44 కార్మిక చట్టాలను రద్దుచేసి నాలుగు లేబర్ కోడు లనుతీసుకొచ్చిందని, కార్మిక హక్కులను కాలరాసే అటువంటి నాలుగు లేబర్ కోడులను వెంటనే రద్దు చేయాలని వారు డిమాండ్ చేశారు. రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఢిల్లీ సరిహద్దులుగా చేసుకొని రైతాంగం చేసిన చారిత్రక పోరాటం సందర్భంగా రైతులకు క్షమాపణ చెప్పి దేశంలో రైతన్న ఆత్మహత్యలు నివారించేదానికి రైతుల పండించినటువంటి పంటలకు కనీసం మద్దతు ధర చట్టాన్ని తెస్తామని స్వామినాథన్ సిఫారసులు అమలు చేస్తామని చెప్పిన నరేంద్ర మోడీ నేడు దొడ్డిదారిలో నూతన విత్తన చట్టం పేరుతో తిరిగి నల్ల చట్టాలను తీసుకొని వచ్చి రైతాంగం నడ్డి వేసేందుకు ప్రయత్నం చేస్తున్నానని ఆవేదన వ్యక్తం చేశారు. నాయకులు ఎన్.లెనిన్ బాబు నగర నాయకులు బి వెంకటేష్ టి. రామాంజనేయులు డి. నల్లన్న రేణుక రహిమాన్ రవి సిఐటియు నగర నాయకులు నగేష్, గోపాల్, సాయిబాబా మహమ్మద్ రఫీ,అబ్దుల్ దేశాయ్,యేసు హమాలీ సంఘం నాయకులు ఆదాము హనుమంతు వెంకటేశు అంగన్వాడి వర్కర్స్ యూనియన్ నాయకురాలు చౌదేశ్వరి చాందిని ఈదమ్మ ఆటో యూనియన్ నాయకులు ఏ.ఈశ్వర్ గణేష్ పాల్గొన్నారు.

ఏపీఎంఎఫ్ 2026 డైరీ ఆవిష్కరణ

కర్నూలు, ఫిబ్రవరి 12, ప్రభాతవార్త ప్రతినిధి : కర్నూలు నగరంలో గురువారం ఉదయం ఆంధ్రప్రదేశ్ మీడియా ఫెడరేషన్ (ఏపీఎంఎఫ్) 2026 సంవత్సర డైరీని కర్నూలు జిల్లా వైసీపీ అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే ఎస్వీ మోహన్ రెడ్డి ఆవిష్కరించారు. జర్నలిస్టుల సేవలను ప్రశంసిస్తూ మీడియా రంగం సమాజ అభివృద్ధిలో కీలక పాత్ర పోషించాలని ఆయన ఆకాంక్షించారు. ఎస్వీ మోహన్ రెడ్డి మాట్లాడుతూ జర్నలిస్టులు సమాజానికి మార్గదర్శకులని కొనియాడారు. ప్రజా సమస్యలను వెలుగులోకి తీసుకురావడంలో మీడియా కీలక పాత్ర పోషిస్తుందని పేర్కొన్నారు. జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం సంఘటితంగా పోరాటాలు చేపట్టాలని సూచించారు. తమ చేతుల మీదుగా డైరీని ఆవిష్కరించేందుకు అవకాశం కల్పించిన ఏపీఎంఎఫ్ రాష్ట్ర నాయకత్వాన్ని ఆయన అభినందించారు. కార్పొరేటర్ రాజేశ్వర్ రెడ్డి, మాజీ కార్పొరేటర్ తిరుమలేశ్వర్ రెడ్డి, నాయకులు ఇందిరాగాంధీ నగర్ శేఖర్, మల్లి, ఏపీఎంఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు టి. మద్దులేటి, జిల్లా కన్వీనర్ ఎం. సాయికుమార్ నాయుడు, కోకన్వీనర్లు కె. దేవేంద్ర, కె. రంగనాథ్ తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమం ఉత్సాహభరితంగా సాగింది. మీడియా రంగ అభివృద్ధి, జర్నలిస్టుల సంక్షేమంపై పలు అంశాలు చర్చకు వచ్చినట్లు నిర్వాహకులు తెలిపారు.

శ్రీశైలంలో అన్నదానం ప్రారంభించిన సత్రం కమిటీ

శ్రీశైలం (కర్నూలు సీటీ), ఫిబ్రవరి 12, ప్రభాతవార్త : మహా శివరాత్రి సందర్భంగా శ్రీశైలంలోని శ్రీ శ్రీ శ్రీ అఖిలభారత కురువంశ నిత్యాన్న దాన సత్రం కమిటీ నిర్వాహకులు అధ్యక్షులు ఎంకే రంగస్వామి, ప్రధాన కార్యదర్శి కే.వెంకటేశ్వర్లు, ఉపాధ్యక్షులు పర్ల శ్రీనివాసులు, సభ్యులు కేసి నాగన్న, కె నాగశేషులు, జి శివన్న, వెంకటేశ్వర్లులు, గురువారం నాడు ఉచిత అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వారు కోరారు. శివరాత్రి బ్రహ్మోత్సవాల సందర్భంగా ఐదు రోజులు నిర్వహించే ఈ ఉచిత అన్నదాన కార్యక్రమాన్ని పర్ల గ్రామానికి చెందిన మల్లికార్జున, నాగన్న, రాముడు, బృందం వారు అన్నదానం కోసం ఎంతో సహకరించాలని వారు తెలిపారు. అలాగే మంత్రాలయం మండలం తుంగభద్ర గ్రామానికి చెందిన కే. దేవరెడ్డి ఈ అన్నదాన కార్యక్రమానికి సహకరించాలని వారు తెలిపారు. మహా శివరాత్రి బ్రహ్మోత్సవాల సందర్భంగా శ్రీశైల క్షేత్రానికి వచ్చే భక్తాదులకు శ్రీశ్రీశ్రీ అఖిలభారత కురువంశ నిత్యాన్నదాన సత్రంలో నిర్వహిస్తున్న ఈ అన్నదాన కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని సత్రం కమిటీ సభ్యులు కోరారు. అధ్యక్షులు ఎంకే రంగస్వామి, ప్రధాన కార్యదర్శి కే వెంకటేశ్వర్లు, ఉపాధ్యక్షులు పర్ల శ్రీనివాసులు, సభ్యులు కేసి నాగన్న ,కె నాగశేషులు, జి శివన్న ,వెంకటేశ్వర్ల, తో పాటు కురువ సంఘం జిల్లా కార్యవర్గ సభ్యుడు పాపారాయుడు, సత్రం సభ్యులు తిమ్మయ్య, హరికృష్ణ, సుబ్బయ్య,మరియు కురువ కుల సంఘం నాయకులు, పాల్గొన్నారు.

టీడీపీ నాయకుల మృతికి సంతాపం

చాగలమర్రి, ఫిబ్రవరి 12, ప్రభాతవార్త: చాగలమర్రి పట్టణానికి టీడీపీ సీనియర్ నాయకులు కెఆర్‌కె రామ (78) అలాగే పాత ఎస్సీ కాలనీకి చెందిన కొండుగాళ్ళ ఆశీర్వాదం (68) అనారోగ్యంతో గురువారం మృతి చెందారు. విషయం తెలుసుకున్న పట్టణ టీడీపీ నాయకులు మృతదేహాలపై పూలమాలలు వేసి నివాళ్లు అర్పించి మృతుల కుటుంబాలకు తమ ప్రగాఢసానుభూతి తెలిపారు. మృతుల కుటంబాల సభ్యులకు భూమా కుటుంబం అండగా ఉంటుందన్నారు. నివాళ్లు అర్పించిన వారిలో నంద్యాల జిల్లా బీసీసెల్ స్పోక్ పర్సన్ చల్లా నాగరాజు యాదవ్, టీడీపీ పట్టణ అధ్యక్షులు అలాంసా గారి మౌలాలి, కొలిమి షరిఫ్, 4వ ఎంపీటీసీ జట్టి నాగరాజు, ఎం మురళి, జల్సా గౌస్, అష్రఫ్, టైలర్ బాష, కె ఓబులేసు, బాల దస్తగిరి, అజీం, గఫార్, సుధాకర్, సురేష్, కుమార్, హానిఫ్ ఉన్నారు.

ప్రాథమిక ఆరోగ్య కేంద్రం తనిఖీ చేసిన నోడల్ అధికారి

మద్దికెర, ఫిబ్రవరి 12, ప్రభాతవార్త; మండల కేంద్రమైన మద్దికెరలో ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని గురువారం జిల్లా ఎన్‌సీడీ మరియు రాష్ట్రీయ బాల స్వస్థ కార్యక్రమం నోడల్ అధికారి డాక్టర్ మహేశ్వర ప్రసాద్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. రొమ్ము క్యాన్సర్, నోటి క్యాన్సర్, గర్భాశయ ముఖ ద్వార క్యాన్సర్‌లపై స్క్రీనింగ్ త్వరగా పూర్తి చేయాలని, పాఠశాలల్లో జరిపే 4డీ స్క్రీనింగ్‌లు పూర్తి చేయాలని ఆదేశించారు. డాక్టర్ శ్రీలక్ష్మి, డాక్టర్ రాగిణి, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ నిరంజన్‌బాబు, డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ అక్బర్‌బాషా, ఆరోగ్య పర్యవేక్షకులు సూర్యనారాయణ, ల్యాబ్ టెక్నీషియన్ విజయ్, ఫార్మాసిస్టు జ్యోతిభాయ్, స్టాఫ్ నర్స్ సుభద్ర,హెల్త్ ప్రొవైడర్లు,ఆరోగ్య కార్యకర్తలు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

కోడుమూరులో సార్వత్రిక సమ్మె విజయవంతం

కోడుమూరు, ఫిబ్రవరి 12, ప్రభాతవార్త ః కేంద్ర ప్రభుత్వం అమలు చేసిన లేబర్ కోడ్‌లను రద్దు చేయాలని కోరుతూ దేశ వ్యాప్త పిలుపు మేరకు వామపక్షాలు గురువారం కోడుమూరులో నిర్వహించిన దేశ వ్యాప్త సార్వత్రిక సమ్మె విజయవంతమైంది. ముందుగా స్థానిక వామపక్ష పార్టీలైన సిపిఐ, సిపిఎం వాటి అనుబంద సంస్థల ప్రతినిధులు, కార్మిక సంఘాలు పట్టణ పురవీధులల్లో భారీ ప్రదర్శనలు నిర్వహించారు. ఈ ప్రదర్శనల్లో కేంద్రంలో బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానలతో పాటు కార్మిక రంగాలను అదోగతి పాలు చేశారని పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. అనంతరం స్థానిక అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ప్రభుత్వ విధానాలపై తీవ్ర స్థాయిలో నిరసన వ్యక్తం చేశారు. వామపక్షాల నాయకులు ప్రసంగించారు. కేంద్రంలో బిజెపి ప్రభుత్వం ప్రజల డబ్బులతో కోట్లాది రూపాయలను దోచుకొని బడా పెట్టుబడి దారులకు పంచిపెడు తోందన్నారు. ప్రస్తుతం ఉన్న కార్మిక చట్టాలను బిజెపి ప్రభుత్వ రద్దు చేసి కార్మిక హక్కులను కాలరాసిందన్నారు. కేంద్ర ప్రభుత్వం ఇప్పటికైనా వైఖరిని మార్చుకోక పోతే రాబోయే రోజులల్లో పోరాటాలను ఉధృతం చేస్తామని హెచ్చరించారు. స్థానిక వామ పక్షాల నాయకులు బి.రాజు, ఎం.చిన్నరాముడు, మధు, శ్రీరాములు, రామాంజినేయులు, గఫూర్, రాజు, వీరన్న పాల్గొన్నారు.

అంగన్‌వాడీ సిబ్బందికి బడ్జెట్‌లో వేతనాలు పెంచాలి

వెల్దుర్తి, ఫిబ్రవరి 12, ప్రభాతవార్త : అంగన్‌వాడీ వర్కర్లు, హెల్పర్లు, మినీవర్కర్లకు ఈ బడ్జెట్‌లో వేతనాలు పెంచాలని ఏపి అంగన్‌వాడీ వర్కర్స్, హెల్పర్స్ అసోసియేషన్ ఏఐటియుసి అనుబంధం రా ష్ట్ర ప్రధానకార్యదర్శి జె.లలిత, సిఐటియు యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు ఎన్‌సిహెచ్.సుప్రజ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అమరావతిలోని మూడో బ్లాక్‌లో స్త్రీ శిశుసంక్షేమశాఖ మంత్రి గుమ్మిడి సంధ్యారాణిని గురువారం వారు మర్యాదపూర్వకంగా కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తాము సమ్మెలో ఉన్న సమయంలో నేటి ప్రభుత్వపెద్దలు ఆనాడు తమ వద్దకు వచ్చి తమ ప్రభుత్వం వచ్చాక గౌరవవేతనాలు పెంచుతామని హామీ ఇచ్చారని ఆ హామీని ఈ అసెంబ్లీ సమావేశాల్లో నెరవేర్చాలన్నారు. మిగిలిన మినీ టీచర్లను మెయిన్ టీచర్లుగా గుర్తించాలన్నారు. సంక్షేమపథకాలను అర్బన్, రూరల్ అని తేడా లేకుండా అందరికి వర్తింపచేయాలన్నారు. మే నెలంతా వేసవి సెలవులు ఇచ్చేలా జీఓ ఇవ్వాలన్నారు. సూపర్‌వైజర్ల కోర్టు కేసు పరిష్కరించి, నూతన సూపర్‌వైజర్లకు నోటిఫికేషన్ ఇవ్వాలని మంత్రికి విన్నవించామన్నారు. ఇందుకు ఆమె సానుకూలంగా స్పందించి ముఖ్యమంత్రి దృష్టికి మీ సమస్యలను తీసుకెళ్లి మాట్లాడతామని చెప్పారన్నారు. ఈ కార్యక్రమంలో ఏపి అంగన్‌వాడీ వర్కర్స్, హెల్పర్స్ అసోసియేషన్ ఏఐటియుసి అనుబంధం రా ష్ట్ర ప్రధానకార్యదర్శి జె.లలిత, సిఐటియు యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు ఎన్‌సిహెచ్.సుప్రజ పాల్గొన్నారు.

పట్టణంలో నీటి సమస్య లేకుండ చూడాలి

నందికొట్కూరు, ఫి బ్రవరి 12, ప్రభాతవార్త: పట్టణంలో నీటి సమస్య తలెత్తకుండా మరమ్మత్తులు వేగవంతంగా పూర్తిచేయాలని మున్సిపల్ కమీషనర్ జి.వెంకటరామిరెడ్డి తెలిపారు. గురువారం మల్యాల పంపుహౌస్ నుండి వచ్చే పైపు లైన్ లీకేజ్ కావడంతో చేపట్టిన మరమ్మత్తు పనులను కమీషనర్ పరిశీలించారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతు రానున్న వేసవి కాలాన్ని దృష్టిలో పెట్టుకొని నీటి సరఫరాకు అన్ని చర్యలు తీసుకోవాలని, ఎప్పటి పనులు అప్పుడే వేగవంతంగా పూర్తి చేయాలని మున్సిపల్ డిఈ నాసిర్ ను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఏఈ దినేష్‌కుమార్, మనోజ్‌కుమార్‌రెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

మన ఊరి ప్రభుత్వ బడిని కాపాడుకుందాం యూటిఎఫ్

నందికొట్కూరు, ఫిబ్రవరి 12, ప్రభాతవార్త : ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయులరేషన్ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా పట్టణంలోని నంది జూనియర్ కళాశాలలో ప్రభుత్వ పాఠశాలలను పరిరక్షించుకుందాం మన ఊరి బడిని కాపాడుకుందాం అనే కార్యక్రమాన్ని యూటిఎఫ్ నాయకులు నిర్వహించారు. గురువారం జరిగిన ఈ కార్యక్రమంలో డివిజన్ శాఖ ఆధ్వర్యంలో పోష్టర్లను విడుదల చేశారు. యూటిఎఫ్ జిల్లా కార్యదర్శి మురుత్తుజావలి మట్లాడుతు 2026-27 అకాడమిక్ సంవత్సరం 2026 జూన్ 12వ తేదీ నుంచి ప్రారంభం కాబోతుందని కనుక బడి ఈడు కలిగిన పిల్లలందరిని మన ప్రభుత్వ పాఠశాలలోనే చేర్పించే విధంగా ఉపాధ్యాయులమైన మనం భాధ్యత తీసుకోవాలని ఆయన తెలిపారు. తల్లిదండ్రుల వద్దకు, సమాజం వద్దకు వెళ్ళాలి ప్రభుత్వ పాఠశాలలో ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను సదుపాయాలను వారికి వివరించి ప్రభుత్వ పాఠశాలకు ఏ ఇతర పాఠశాలలు సాటి రావని తల్లిదండ్రులలో మరియు సమాజంలో నమ్మకాన్ని కలించాలని ఆయన తెలిపారు, మీ బిడ్డలను సమాజానికి ఉపయోగపడే భావి భారత పౌరులుగా తీర్చిదిద్దుతామని ఒక భరోసా ఒక నమ్మకాన్ని వారికి ఇవ్వాలని ఆయన ఉపాధ్యాయులకు పిలుపు నిచ్చారు. యుటిఎఫ్ నాయకులు దేవవ్యాస్,తిరుమలయ , సుదర్శన్, జగదీష్,మధుకుమార్, సురేం ద్ర పాల్గొన్నారు.

నాలుగు లేబర్ కోడ్లు రద్దు అయ్యేంత వరకు పోరాటం

నందికొట్కూరు,ఫిబ్రవరి 12,ప్రభాతవార్త: కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అధికారంలోకి వచ్చినప్పటి నుండి కార్మికులపై కక్ష సాధింపు చేస్తూ కార్పోరేట్ సంస్థలకు ఊడిగం చేస్తు కార్మికుల హక్కులను కాలరాస్తున్న నరేంద్రమోడీ కార్మికుల ద్రోహి అని వామపక్ష నాయకులు విమర్శించారు. గురువారం దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె సంధర్భంగా వామపక్షాల పార్టీలు పట్టణంలో భారీ ర్యాలీ చేసి పటేల్ సెంటర్‌లో ధర్నా రాస్తారోకో చేశారు. ఈ సంధర్భంగా వామపక్షాల పార్టీల నాయకులు మాట్లాడుతు కేంద్రం వెంటనే నాలుగు కోడులు వెంటనే రద్దు చేయాలని,12 గంటల పని విధానాన్ని రద్దు చేసి 8 గంటల విధానాన్ని అమలు చేయాలని, ఉపాధి వేతనాన్ని రోజుకు రూ.600 చెల్లించాలని వారు డిమాండ్ చేశారు. సిపిఎం నాయకులు ఎం.నాగేశ్వర్‌రావు, పి.పక్కీర్ సాహెబ్, గోపాలకృష్ణ, సిపిఐ నాయకులు వి.రఘురాంమూర్తి, సిపిఐ(ఎంఎల్)లిబరేషన్ పార్టీ నాయకులు పి.వెంకటేశ్వర్లు, సిపిఐ(ఎంఎల్)న్యూడెమోక్రసీ పార్టీ నాయకులు వై.నరసంహ్ములు, మజీద్‌మియ్య, అంగన్వాడీ కార్యకర్తలు, ఆశావర్కర్లు, వివిద ప్రజాసంఘాలు, పాల్గొనా ్నరు.

మాజీ బి.ఎస్.ఎఫ్. జవాన్‌కు సన్మానం

ఆలూరు,ఫిబ్రవరి 12,ప్రభాతవార్త: కోయనగర్‌లోని ప్రాథమిక పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడు కె.లాలప్ప ఆధ్వర్యంలో అదే పాఠశాలలో పని చేస్తున్న ఉపాధ్యాయురాలు వహీదా బేగం భర్త అయిన మాజీ బిఎస్ఎఫ్ ముల్లా నూర్‌బాషా ను ఘనంగా సన్మానించారు. గురువారం జరిగిన ఈ కార్యక్రమంలో 24 ఏళ్ళు బిఎస్ఎఫ్(కాశ్మీర్)లో పని చేసి ఇటీవలే స్వచ్ఛంధ పదవి విరమణ చేసి ఆలూరు కు వచ్చిన సంధర్భంగా పాఠశాలలో ఉపాధ్యాయులు, విద్యార్థులు ఆయనకు చిరు సత్కారం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ఈరన్న, గోవిందప్ప, మంజులమ్మ, ఉపాధ్యాయులు నాగరాజు, రాజేశ్వరీ, రంగస్వామి, హిమహారిత, మహేశ్వరి, జగదీషష్ పాల్గొన్నారు.

చిప్పగిరి మండలంలో మద్యం షాప్‌కు గెజిట్ విడుదల

ఆలూరు,ఫిబ్రవరి 12,ప్రభాతవార్త: చిప్పగిరి మండలంలో ఏ4 షాపు మద్యం షాపుకు సంభంధించి గవర్నమెంట్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ గెజిట్ నోటిఫికేషన్ 12వ తేదీ విడుదల అయిందని ఆలూరు ఎక్సైజ్ శాఖ ఇన్స్పెక్టర్ లలితాదేవి తెలిపారు. దీని కొరకు అప్లికేషన్ ఫీజు రూ.2 లక్షలు(నాన్ రిఫండబుల్) అప్లికేషన్ చెల్లించాలని, చివరి తేదీ 21.02.26 సాయంత్రం వరకు అని, 23.02.26న కర్నూలు కలెక్టర్ కార్యాలయంలో డ్రా చేయడం జరుగుతుందన్నారు. కావున ఆసక్తి కలిగిన ఈ టెండర్ నోటిఫికేషన్‌లో పాల్గొని షాప్ దక్కించుకోవచ్చునని తెలిపారు.

మహాశివరాత్రి ఉత్సవాలకు సి.ఐ కి ఆహ్వానం

నందికొట్కూరు,ఫిబ్రవరి 12,ప్రభాతవార్త: మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కారించుకొని పట్టణంలోని శ్రీఉమారామలింగేశ్వరస్వామి ఆలయంలో జరిగే ఉత్సవాలకు హాజరు కావాలని ఆలయ కమిటీ నిర్వాహకులు పట్టణ సి.ఐ.ప్రవీణ్‌కుమార్‌రెడ్డి పత్రిక నిచ్చి ఆహ్వానించారు. గురువారం జరిగిన ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు కె.కేదారేశ్వరప్ప, గంగాధరప్ప మాట్లాడుతు పట్టణంలో ఎంతో ప్రసిద్ధిగాంచిన ఆలయంలో 15న శ్రీఉమారామలింగేశ్వరస్వామి వారికి రుద్రాభిషేకం, అర్ధరాత్రి(లింగోద్భవ కాలం) అనంతరం స్వామివార్ల కళ్యాణ మహోత్సవం అత్యంత వైభవంగా జరుగుతుందని వారు తెలిపారు.

శ్రీవారి లడ్డులో కల్తీ లేదని క్లీన్ చిట్ ఎవరు ఇచ్చారు..!?

తుగ్గలి,ఫిబ్రవరి 12,ప్రభాతవార్త: తిరుమల శ్రీవారి లడ్డు ప్రసాదం తయారీలో కల్తీ లేదంటూ క్లీన్‌చిట్ ఎవరిచ్చారని టిడిపి మండల అధ్యక్షుడు తిరుపాల్‌నాయుడు, ఉపాధ్యాక్షుడు వెంకట్రాముడు చౌదరి ప్రశ్నించారు. గురువారం వారు విలేకర్ల సమావేశంలో వారు మాట్లాడుతు లడ్డుప్రసాదంలో పామాయిల్ రసాయనాలతో నెయ్యి తయారుచేసి దాన్నే సరఫరా చేసి ప్రజల మనోభావాలతో ఆడుకుంటున్నారని తెలిపారు. పాల నుండి తయారు చేసిన వెన్న కాకుండా రసాయనాలు పామాయిల్ కలిపి నెయ్యి తయారు చేసి దాన్నే సరాఫరా చేశారన్నారు. తిరుమల లడ్డు తయారికి సరఫరా చేసిన నెయ్యిలో కల్తీ లేదని సిబిఐ నియమించిన సిట్ ఇచ్చిన నివేదికలో కల్తీ జరగలేదని చెప్పక పోయిన అసత్యాన్ని నిజమని నమ్మించేందుకు వైసిపి నేతలు విశ్వప్రయత్నాలు చేస్తున్నారన్నారు. లడ్డు కల్తీ వ్యవహారంలో వైసిపి నేతలు బుకాయిస్తే వాస్తవాలు మారతాయా అన్నారు., తిరుమల పవిత్రతను కాపాడుకోవాల్సిన భాధ్యతప్రతి ఒక్కరిపై ఉందన్నారు. ప్రభుత్వ హయాంలో ఫీజు రియంబర్స్మెంట్ బకాయి నిధులు రూ.12 వేల కోట్లను విడుదల చేసి విద్యార్థుల చదువుకోసం మంత్రి లోకేష్ భరోసా కల్పించారని వారు కొనియాడారు. ఈ కార్యక్రమంలో టిడిపి బీసీ సెల్ మండల అధ్యక్షుడు సంఘాల కృష్ణ, హోటల్ మల్లి, రాంపురం మద్దిలేటి పాల్గొన్నారు.

అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణకు తరలిరండి

కోడుమూరు, ఫిబ్రవరి 12, ప్రభాతవార్త ః కౌతాలం మండలం హల్వి గ్రామంలో తలపెట్టిన అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణకు భారీగా తరలి రావాలని రాష్ట్ర ఎమ్మార్పీఎస్ నాయకులు ఆంధ్రయ్య పిలుపునిచ్చారు. ఈ విషయంపై ఆయన గురువారం ఇక్కడి ఎమ్మార్పీఎస్ నాయకులతో సమీక్షించారు. ఈ కార్యక్రమానికి మహా జననేత బడుగు బలమీన వర్గాల ఆశాజ్యోతి అలుపెరగని పోరాట యోదుడు మందాక్రిష్ణ మాదిగ హాజరవుతున్నారన్నారు. ఈ కార్యక్రమానికి జిల్లా ఆయా గ్రామాల నుంచి ఎమ్మార్పీఎస్ నాయకులు, కార్యకర్తలు భారీగా తరలి రావాలన్నారు.

ఏకీకృత కుటుంబ సర్వేను వేగవంతం చేయండి

హాలహర్వి, ఫిబ్రవరి 12, ప్రభాతవార్త; ఏకీకృత కుటుంబ సర్వేను వేగవంతం చేయాలని ఎంపీడీఓ వరలక్ష్మీ సచివాలయ ఉద్యోగులను ఆదేశించారు. గురువారం మండలకేంద్రమైన హాలహర్విలో ఆమె పర్యటించారు. సర్వే వివరాలను అడిగి తెలుసు కున్నారు. ఆమె మాట్లాడుతూ మండలంలో సర్వేలు చేయడంలో సచివాలయ ఉద్యోగులు నిర్లక్ష్యం చేస్తున్నారని మండిపడ్డారు. ఏకీకృత కుటుంబ సర్వే ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తుందని ఆమె తెలిపారు. ఏకీకృత కుటుంబ సర్వే వల్ల గ్రామాల్లో సచివాలయ ఉద్యోగులు ఇంటింటికి తిరిగి కుటుంబ సభ్యుల వివరాలు యాప్‌లో నమోదు చేయాలని ఆదేశించారు. ఏకీకృత కుటుంబ సర్వే వల్ల ప్రభుత్వ సంక్షేమ పథకాలు నిజమైన లబ్ధిదారులకు అందుతాయని తెలిపారు. ఏకీకృత కుటుంబ సర్వే చేయడంలో సచివాలయ ఉద్యోగులు నిర్లక్ష్ యం చేస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. పంచాయతీ కార్యదర్శులు నరసింమా, రామకృష్ణ, ఓంప్రకాష్ పాల్గొన్నారు.

పని భారం పెంచే నాలుగు లేబర్ కోడ్‌ను రద్దు చేయాలి

: ఏఐటీయూసీ, సి ఐ టి యు, ఐ ఎఫ్ టి యు,కార్మికుల సంఘాల డిమాండ్.

ఎమ్మిగనూరు రూరల్, ఫిబ్రవరి 12, ప్రభాతవార్త : కార్మికుల పని భారం పెంచే నాలుగు లేబర్ కోడ్ను రద్దు చేయాలని దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె కార్యక్రమానికి మూడు కార్మిక సంఘాలు నాయకులు అధ్యక్షులుగా గోవిందు, తిమ్మ గురుడు, ప్రసాద్, అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథిగా సిఐటియు జిల్లా అధ్యక్షులు పి రాధాకృష్ణ, ఏఐటీయూసీ తాలూకా సహాయ కార్యదర్శి జి.రంగన్న, పి.ఓ.డబ్ల్యు జిల్లా కార్యదర్శిమణిమ్మ, బ్యాంకు ఉద్యోగుల సంఘం నాయకులు మోహన్పాల్గొని ఎంపీడీవో కార్యాలయం నుండి పెద్ద ఎత్తున మోడీ ప్రభుత్వా నికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ సోమప్ప సర్కిల్ మీదుగా ర్యాలీగా బయలుదేరి వైయస్సార్ సర్కిల్, పోస్ట్ ఆఫీస్, వాల్మీకి సర్కిల్, గాంధీ సర్కిల్, నుండి ఎంపీడీవో ర్యాలీగా బయలుదేరి నాలుగు లేబర్ కోడ్స్ రద్దు చేయాలని డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా రాధాకృష్ణ, రంగన్న, మణిమ్మ, మోహన్ మాట్లాడుతూ నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేసేంతవరకు ఉద్యమాలు ఉధృతం చేస్తామని, కార్మికుల సమస్యలను పరిష్కరించకపోతే యన్ డి ఏ కూటమికి కార్మికులు బుద్ధి చెప్తారని, కార్మికులు అనేక త్యాగాలు చేసి సాధించుకున్న హక్కులన్నింటినీ రద్దుచేసి నాలుగు లేబర్ కోడ్ల, 29 కార్మిక చట్టాలను రద్దు చేయడం అంటే రాజ్యాంగ స్ఫూర్తిని, సుప్రీంకోర్టు తీర్పులను, ఇంటర్నేషనల్ లేబర్ అన్నింటిని రద్దు చేసి తపాల రంగంలో ప్రభుత్వ గుత్తాధిపత్యాన్ని దెబ్బతీసే విధంగా పోస్టల్ చట్టానికి నిర్వీర్యం చేయడం చాలా దుర్మార్గమని వారన్నారు. ఏఐటీయూసీ సిఐటియు ఐ

కదం తొక్కిన కార్మిక లోకం.. నంద్యాలలో సమ్మె ర్యాలీ

–నాలుగు లెబర్ కోడ్‌లను రద్దుచేసే వరకు ఉద్యమాలు ఉధృతం చేస్తాం
–స్కీం వర్కర్లను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలి
నంద్యాల, ఫిబ్రవరి 12, ప్రభాతవార్త ప్రతినిధిః

దేశవ్యాప్తంగా కార్మిక రంగ సమస్యల పరిష్కారం కోసం జరుగుతున్న సమ్మె నంద్యాల జిల్లా కేంద్రంలోని టెక్కెమార్కెట్‌యార్డు నుండి గాంధీ చౌక్ వరకు భారీర్యాలీ నిర్వహించడం జరిగింది. నాలుగు లేబర్ కోడ్‌లను రద్దుచేయాలని, జీరాంజీ పథకాన్ని రద్దుచేసి పాతజాతీయగ్రామీణ ఉపాధి పథకాన్ని యధావిధిగా కొనసాగించాలని అంగన్‌వాడీ, ఆశా వర్కర్ల వేతనాలు పెంచాలని వారి డిమాండ్లను పరిష్కరించాలని, 8గంటల పనిదినాలనే అమలు చేయాలని స్కీం వర్కర్లను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని సిపిఎస్‌ను రద్దుచేసి పాత పెన్షన్ విధానం అమలు చేయాలని దేశవ్యాప్తంగా జరుగుతున్న సార్వత్రిక సమ్మెలో భాగంగా నంద్యాలజిల్లాలో జరిగిన సమ్మె ర్యాలీ అనంతరం గాంధీ చౌక్‌లో జరిగిన భారీ బహిరంగ సభలో సిపిఐ నంద్యాల జిల్లా కార్యదర్శి రంగనాయుడు పిలుపునిచ్చారు. ఏఐటియుసి నంద్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి సుంకయ్య, సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి బాబా ఫకృద్దీన్, ఏఐటియుసి అనుబంధ సంఘాలు, సిపిఐ, ప్రజా సంఘాలు నాయకులు, మహిళా సమాఖ్య నాయకులు, రైతు సంఘం వ్యవసాయ కార్మిక సంఘాల నాయకులు, విద్యార్థియువజన సంఘాలు, కార్మికులు, కర్షకులు, మున్సిపల్ కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొని సమ్మెను విజయవంతం చేశారు.

వైద్యసంస్థల్లో ఏకరీతి జీవిత భాగస్వామి బదిలీ విధానం అమలుచేయండి

– పార్లమెంటులో ఎంపీ డా.బైరెడ్డి శబరి
నంద్యాల, ఫిబ్రవరి 12, ప్రభాతవార్త ప్రతినిధిః

కేంద్ర ప్రభుత్వం అన్ని స్వయంప్రతిపత్తి గల వైద్యసంస్థల్లో ఏకరీతి జీవిత భాగస్వామి బదిలీ విధానం అమలు చేయాలని ఈదీర్ఘకాలిక సమస్యను పరిష్కరించడానికి పారదర్శకత అంతర్‌సంస్థగత బదిలీ విధానం ఏర్పాటు చేయాలని గురువారం నంద్యాల ఎంపీ, లోక్‌సభ టీడీపీ డిప్యూటి ఫ్లోర్ లీడర్ డా.బైరెడ్డి శబరి లోక్‌సభలో జీరో అవర్‌లో పార్లమెంటు దృష్టికి తెచ్చారు. లోక్ సభలో ఎంపీ డా.బైరెడ్డి శబరి మాట్లాడుతూ ఆరోగ్యకుటుంబ సంక్షేమ మంత్రిత్వశాఖ పరిధిలోని స్వయం ప్రతిపత్తి వైద్యసంస్థల్లో పనిచేస్తున్న ఆరోగ్యసంరక్షణ నిపుణులకు, ముఖ్యంగా మహిళలకు ఏకరీతి జీవిత భాగస్వామి బదిలీ విధానం లేకపోవడం బాధేస్తుందన్నారు. డిపార్టుమెంట్ అండ్ పర్సనల్ అండ్ ట్రైనింగ్ (డివోపీటి) మార్గదర్శకాలు ఉన్నప్పటికి ఉమ్మడి విధానం లేకపోవడం వల్ల చాల మంది ఉద్యోగులకు సంవత్సరాల తరబడి తన జీవితభాగస్వాముల నుండి విడి విడిగా జీవించాల్సి వచ్చిందని దీని వల్ల రాజీనామాలు, వృత్తిపరమైన అస్థిరత, పరోక్ష లింగవివక్షకు దారితీసిందని ఎంపీ డా.బైరెడ్డి శబరి లోక్ సభ దృష్టికి తెచ్చారు. కేంద్ర ప్రభుత్వాన్ని అన్నిస్వయం ప్రతిపత్తిగల వైద్యసంస్థల్లో ఏకరీతి జీవితభాగస్వామి బదిలీ విధానాన్ని అమలు చేయాలని ఈదీర్ఘకాలిక కష్టాన్ని పరిష్కరించానికి పారదర్శక అంతర్–సంస్థాగత బదిలీ విధానాన్ని ఏర్పాటు చేయాలని లోక్ సభలో ఎంపీ కోరారు.

సంస్థాగత నిర్మాణ సమావేశం

కర్నూలు అర్బన్ ఫిబ్రవరి 12 ప్రభాతవార్త :
కర్నూలు నియోజకవర్గలో 1 నుండి 11 వార్డు నాయకులతో పార్టీ సంస్థాగత నిర్మాణ కార్యక్రమంలో భాగంగా వైస్సార్సీపీ కర్నూలు జిల్లా అధ్యక్షులు ఎస్వీ మోహన్ రెడ్డి గా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్వీ మోహన్ రెడ్డి మాట్లాడుతూ కర్నూలు నగరంలోని ఒకటి నుండి 11వ వార్డు నాయకులతో పార్టీ సంస్థాగత నిర్మాణం ఏ విధంగా చేపట్టాలో నాయకులకు దిశా నిర్దేశం చేశారు. కార్యక్రమంలో కర్నూలు నియోజకవర్గం 1 నుండి 11 వార్డుల నాయకులు పాల్గొన్నారు.

మద్యం బాటిళ్ళు పట్టివేత..!

నందికొట్కూరు,ఫిబ్రవరి 12,ప్రభతవార్త:
నంద్యాల జిల్లా ప్రోహిబిషన్ మరియు ఎక్సైజ్ అధికారి ఎస్.రవికుమార్ ఆదేశాల మేరకు అసిస్టెంట్ ప్రోహిబిషన్ మరియు ఎక్సైజ్ సూపరింటెండెంట్ వి.రాముడు ఆధ్వర్యంలో దాడులు నిర్వహించి శ్రీశైల దేవస్థానం వెనుక ఉన్న కొత్తపేట అనే ప్రాంతంలో దాడులు నిర్వహించి 49 మద్యం బాటిళ్ళను స్వాధీనం చేసుకున్నట్లు నందికొట్కూరు ఎక్సైజ్‌శాఖ సి.ఐ.రామాంజనేయులు తెలిపారు. గురువారం జరిగిన ఈ దాడులలో దేశావత్ నాగరాజు అనే వ్యక్తి వద్ద 49 మద్యం బాటిళ్ళు, మేకల బండ ప్రాంతంలో వడ్డే లక్ష్మిదేవి అనే మహిళ మోటార్ సైకిల్ టైర్లలో దాచిన 16 మద్యం బాటిళ్ళను స్వాధీనం చేసుకొని వారిని అరెస్టు చేసి కేసు నమోదు చేసినట్లు సి.ఐ.తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆత్మకూరు సి.ఐ.మోహన్‌రెడ్డి, ఆళ్ళగడ్డ సి.ఐ.విజయకుమార్, నంద్యాల స్పెషల్ సి.ఐ.లక్ష్మణ్‌దాసు, ఎస్సైలు సందీప్‌యాదవ్, శ్రీనువాసులు సిబ్బంది పాల్గొన్నారు.

రామాంజినేయులు కుటుంబానికి అండగా ఉంటాం

– వైసీపీ జిల్లా ఉపాధ్యక్షులు ప్రదీప్‌రెడ్డి
– రూ.15 వేలు ఆర్థిక సాయం అందజేత
మంత్రాలయం, ఫిబ్రవరి 12, ప్రభాతవార్త;

మంత్రాలయం పట్టణానికి చెందిన వార్డు మెంబర్ మిడికి లదిన్నె రామాంజినేయులు కుటుంబానికి అండగా ఉంటామని వైసీపీ జిల్లా ఉపాధ్యక్షులు ప్రదీప్‌రెడ్డి అన్నారు. గురువారం రామాంజినేయులు తండ్రి, వైసీపీ నాయకులు అయిన మిడికిలదిన్నె కర్రెప్ప అనారోగ్యంతో మృతిచెందాడు. సమాచారం తెలుసుకున్న ప్రదీప్‌రెడ్డి కర్రెప్ప కుటుంబ సభ్యులను పరామర్శించారు. మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం తక్షణ సాయంగా కుటుంబ సభ్యులకు రూ.15 వేలు ఆర్థిక సాయం చేశారు. కుటుంబాన్ని అన్ని విధాలా ఆదుకుంటామని ప్రదీప్‌రెడ్డి హామీ ఇచ్చారు. వీరి వెంట వైసీపీ మండలాధ్యక్షులు గుర్రెడ్డి భీంరెడ్డి, విశ్వనాథ్‌రెడ్డి, బూదూరు లక్ష్మినారాయణరెడ్డి, సర్పంచ్ భీమయ్య, ఉప సర్పంచ్ పరమేష్ పాల్గొన్నారు.

శివరాత్రి ఏర్పాట్లను పర్యవేక్షించిన ఏఎస్పీ జావలి

బండిఆత్మకూరు, ఫిబ్రవరి 12, ప్రభాతవార్తః

మహాశివరాత్రి సందర్భంగా మండల పరిధిలోని శైవక్షేత్రాలు ఓంకారం, కృష్ణానంది దేవస్థానంలు ముస్తాబౌతున్నాయి. ఆలయాల్లో భక్తులకు ఎలాంటి అసౌర్యాలు కలుగకుండా అధికారులు చర్యలు చేపడుతున్నారు. గురువారం ఓంకార క్షేత్రంలో మహాశివరాత్రి బ్రహ్మోత్సవ ఏర్పాట్లను ఏఎస్పీ మంద జావలి అల్పోన్స్ పరిశీలించారు. క్షేత్రంలోని కోనేరు, పారిశుద్ధ్యపనులు భక్తులకు ఏర్పాటు చేసిన క్యూలైన్లు స్నానాల గదులు తదితర విషయాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు లేకుండా ఏర్పాటు చేయాలన్నారు. రద్దీ ఎక్కువంగా ఉంటుంది కాబట్టి రోడ్డు ప్రమాదాలు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ఆమె వెంట పాణ్యం సిఐ కిరణ్‌కుమార్‌రెడ్డి, తహశీల్దార్ పద్మావతి, ఎస్ఐ జగన్‌మోహన్, ఆలయ అధికారి నాగప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

పెద్దఖర్మకు హాజరైన వైకాపా నేతలు

ప్యాపిలి ఫిబ్రవరి12 ప్రభాతవార్త:

మండలంలోని చంద్రపల్లె గ్రామంలో గురువారం జరిగిన గ్రామ సర్పంచ్ జొన్నగిరి సరోజమ్మ భర్త జొన్నగిరి వెంకట నాగిరెడ్డి పెద్దఖర్మ కార్యక్రమానికి కర్నూలు జిల్లా వైకాపా అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే ఎస్వి మోహన్ రెడ్డి,మాజీ మంత్రి ఎస్వీ సుబ్బారెడ్డి కుమార్తె.మాజీ ఎంపీపీ నాగరత్నమ్మ, అనంతపురం జిల్లా వైసీపీ అధ్యక్షురాలు శ్రీదేవి హాజరై నివాళులు అర్పించారు. అదే విధంగా మండల వైసీపీ నేతలు మెట్టుపల్లె వెంకటేశ్వర రెడ్డి, న్యాయవాది నాగభూషణ్ రెడ్డి, కమతం భాస్కరరెడ్డి, గడ్డం భువనేశ్వరరెడ్డిలు హాజరై వెంకటనాగిరెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు..

ఆంగ్లేయులను ఎదిరించిన వీరుడు ఉయ్యలవాడ నరసింహారెడ్డి : బీసీ రాజారెడ్డి

కోవెలకుంట్ల ఫిబ్రవరి 12, ప్రభాతవార్త ః

ఆంగ్లేయుల కుట్రలు, కుతంత్రాలకు ఎదురునిలిచి పోరాటం చేసిన వీరుడు ఉయ్యలవాడ నరసింహారెడ్డి అని అరుణభారతి సాహితీ సాంస్కృతిక సంస్థ అధ్యక్షుడు బనగానపల్లె పట్టణ మాజీ సర్పంచ్ బీసీ రాజారెడ్డి అన్నారు. గురువారం ఉయ్యలవాడ నరసింహారెడ్డి వర్ధంతిని పురస్కరించుకొని కోవెలకుంట్లలోని పాండురంగస్వామి దేవాలయ అవరణలో బీసీ రాజారెడ్డి సొంత నిధులతో ఉయ్యలవాడ నరసింహారెడ్డి నాటకప్రదర్శన ఏర్పాటు చేశారు. కర్నూలు టీజీవి కళాక్షేత్రం అధ్యక్షులు పత్తి ఓబులయ్య దర్శకత ంలో వివిధ జిల్లాలకు చెందిన ప్రఖ్యాత కళాకారులు నాటకంలోని పాత్రలకు జీవం పోయగా సైరా ఉయ్యలవాడ నరసింహారెడ్డి నాటక ప్రదర్శన అహుతులను కట్టిపడేసింది. ఈసందర్భంగా బీసీ రాజారెడ్డి మాట్లాడుతూ రేనాటి వీరుని చరిత్రను హృదయానికి హత్తుకునే సంభాలషనలతో రచించిన పల్లెటి కులశేఖర్‌ను అభినందించారు. రేనాటి వీరుడు ఉయ్యలవాడ నరసింహారెడ్డి అంటే వీరత్వానికి మరోపేరు అన్నారు. బ్రిటీష్ పాలకులకు ఎదురునిలిచి భారతదేశ స్వాతంత్ర్య ఉద్యమానికి రాయలసీమ నుంచి నాంది పలికిన మహానీయుడని కొనియాడారు. రాయలసీమ అంటే కవులు, కళాకారులకు పుట్టినిల్లు లాంటిదన్నారు. ఉయ్యలవాడ నరసింహారెడ్డి, బుడ్డా వెంగల్‌రెడ్డిల జయంతి, వర్ధంతి కార్యక్రమాలను ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని సభలో ప్రతిపాదించగా ప్రజలందరు అమోదం తెలిపారు. అలాగే పత్తి ఓబులయ్య రచించిన రేనాటి సూర్యచంద్రుల పుస్తకాలను బీసీ రాజారెడ్డి చేతుల మీదుగా ఆవిష్కరించారు. కార్యక్రమంలో కోవెలకుంట్ల మాజీ మండల అధ్యక్షులు బీసీ ప్రసాద్‌రెడ్డి, బుడ్డా చంద్రమోహన్‌రెడ్డి, పాండురంగాస్వామి దేవస్థాన చైర్మన్ గుద్దేటి చిన్న వెంకటసుబ్బారెడ్డి, బనగానపల్లె మార్కెట్‌యార్డ చైర్మన్ కాట్రెడ్డి మల్లఖార్జునరెడ్డి కోవెలకుంట్ల మార్కెట్‌యార్డు మాజీ చైర్మన్ గడ్డం నాగేశ్వర్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

గ్రంథాలయాలు.. విజ్ఞాన బాండాగారాలు

– రూట్స్ గ్లోబల్ స్కూల్ అధినేత జి.కేశవ నారాయణరెడ్డి
ఆదోనిటౌన్, ఫిబ్రవరి 12, ప్రభాతవార్త :

గ్రంథాలయాలు విజ్ఞాన బాండాగారాలని, విద్యార్థులు గ్రంథాలయంలో లభించే పుస్తకాలను చదివి విజ్ఞానాన్ని మెరుగు పరుచుకోవాలని రూట్స్ గ్లోబల్ స్కూల్ అధినేత జి.కేశవ నారాయణరెడ్డి పేర్కొన్నారు. గురువారం ఆదోని పట్టణంలోని కిడ్జీస్ రూట్స్ గ్లోబల్ స్కూల్ సీబీఎస్‌సీ క్యాంపస్‌లో లైబ్రరీని రూట్స్ గ్లోబల్ స్కూల్ అధినేత జి.కేశవ నారాయణరెడ్డి రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. నేటి పోటీ ప్రపంచంలో విద్యార్థుల్లో పఠన అలవాట్లను పెంపొందించడంలో, సృజనాత్మక ఆలోచనలు పెంచడంలో, క్రమశిక్షణను అలవరచడంలో స్కూల్ లైబ్రరీ ఉపయుక్తంగా ఉంటుందన్నారు. విద్యార్థుల అభివృద్ధికి తోడ్పడడానికి ఒక ముఖ్యమైన మైలురాయిగా నిలుస్తుందన్నారు. విద్యార్థులకు చదువుతోనే ఉజ్వల భవిష్యత్ సాధ్యమన్నారు. ముక్య అతిథిగా వచ్చి కేటీ రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

విలువైన వస్తువులను బ్యాంకు లాకర్ లలో భద్ర పరచుకోండి

: ఇంటికి కన్న వేసిన దొంగలు అరెస్ట్ ..
: నిందితులు హైదరాబాద్ వాసులు ..
: నిందితుల నుండి 7 తులాలు స్వాధీనం...
కర్నూలు అర్బన్ ఫిబ్రవరి 12 ప్రభాతవార్త :

నాలుగో పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలోని సంతోష్ నగర్ లో నివాసం ఉంటున్న ల్యాబ్ టెక్నీషియన్ గా పనిచేస్తున్న మద్దిలేటి అనే అతని ఇంటిలో జనవరి 29వ తేదీన ఇంటికి కన్నం వేసి దొంగతనం చేసిన సంగతి విధితమే. అందులో సుమారు 13 తులాల బంగారు ఆభరణాలని దొంగతనం చేసి ఇంట్లో నుండి బయటికి వచ్చే క్రమంలో అడ్డొచ్చిన మద్దిలేటి భార్య లక్ష్మీదేవి, ఆమె కూతురిని గట్టిగా నెట్టేసి మోటార్ సైకిల్ లో పారిపోయినట్టు స్టేషన్లో ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసుకొని ఫిర్యాది భార్య కి గాయమైనదని, ఎట్టి పరిస్థితులలో కేసును చేధ్నిచాలనీ, కర్నూలు ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపీఎస్ ఆదేశాల మేరకు కర్నూల్ డిఎస్పి బాబు ప్రసాద్ ఆధ్వర్యంలో 4వ పట్టణ పోలీస్ స్టేషన్ సిఐ విక్రమ సింహ, ఎస్ఐ చంద్రశేఖర్ రెడ్డి, కానిస్టేబుల్ మురళీధర్ మరియు లక్ష్మీనారాయణ ప్రత్యేక బృందంగా ఏర్పడి సీసీటీవీ ఫుటేజ్ లను కర్నూలు నుంచి షాద్ నగర్ వరకు క్షుణ్ణంగా పరిశీలించి, ఇతర రాష్ట్రాల పోలీసు అధికారులతో మాట్లాడి దొంగతనానికి పాల్పడిన నిందితులు మారెడ్ పల్లి కి చెందిన బిజినమైన రఘు మరియు సికింద్రాబాద్ నివాసి అయినా టమాటార్ శివా సింగ్ గా గుర్తించి వారి యొక్క కదలికలపై నిఘా ఉంచి మునగాలపాడు గ్రామ శివారులోని సమ్మర్ స్టోరేజ్ ట్యాంక్ సమ్నీపలో బంజారా హిల్స్ వెంచర్ నందు వారిద్దరిని అరెస్టు చేసి వారి నుండి దొంగతనం చేసిన వాటిలో సుమారు 7 తులాల బంగారు ఆభరణాలను, నేరానికి ఉపయోగించిన టీవీఎస్ టూ వీలర్ మోటార్ సైకిల్ ని స్వాధీనం చేసుకోవడం జరిగిందని, కర్నూల్ నాలుగో పట్టణ సిఐ విక్రమ సింహ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.ఇందులో ప్రధాన ముద్దాయి అయినటువంటి సికింద్రాబాద్కు చెందిన టమటర్ శివా సింగ్ పైన గోపాలపురం పోలీస్ స్టేషన్, తుకారాం గేట్, చిలకలగూడ, మేడిపల్లి, హయత్ నగర్, అంబర్పేట ఘట్కేసర్, జవహర్ నగర్, గాంధీనగర్, బాలనగర్, మారేడ్పల్లి, సుల్తాన్ బజార్ పేట్, బషీర్బాగ్ మొదలగు పోలీస్ స్టేషన్లో 28 కి పైగా దొంగతనాల కేసులు ఉన్నాయని తెలిపారు. అదేవిధంగా మరొక నిందితుడైన బిజినమైన రఘు పైన కూడా 15 కు పైగా దొంగతం కేసులు ఉన్నాయి. 2021 వ సంవత్సరం లో శివా సింగ్ ఓనా సంవత్సరం పాటు పిడి యాక్ట్ పై చంచలగూడ జైలు నందు ఖైదు చేయబడ్డాడనీ తెలిపారు. ముఖ్యంగా బంగారు ధరలు పెరుగుతున్న దృష్ట్యా మరింత జాగ్రత్తగా ఉండాలని , దయచేసి విలువైన వస్తువులను బ్యాంకు లాకర్ లలో భద్ర పరచుకోవాలని కర్నూల్ పట్టణ ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

నాలుగు కార్మిక వ్యతిరేక చట్టాలను నిరసిస్తూ సమ్మె

ఆదోని విద్య, ఫిబ్రవరి 12 ప్రభాతవార్త :
కేంద్ర ప్రభుత్వం ఇటీవల తీసుకువచ్చిన నాలుగు కార్మిక వ్యతిరేక చట్టాలను నిరసిస్తూ ఈరోజు దేశవ్యాప్తంగా జరిగిన సార్వత్రిక సమ్మెలో భాగంగా ఆదోనిలో ప్రధాన కార్మిక సంఘాలైన ఏఐటీయూసీ సిఐటియు ఐఎఫ్టియు కార్మిక సంఘాల ఆధ్వర్యంలో దాదాపు 2000 మంది కార్మికులు పాల్గొన్నట్లు కార్మిక సంఘాల నాయకులు తెలిపారు పట్టణ పురవీధుల గుండా కార్మిక సంఘాలు భారీ ప్రదర్శన నిర్వహించారు అనంతరం స్థానిక ప్రభుత్వ ఆసుపత్రి ముందు ఏఐటిసి నాయకులు బి ఎంకప్ప జి ఎంకప్ప సిఐటియు నాయకులు పిఎస్ గోపాల్ అధ్యక్షతన సభను నిర్వహించి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాల గురించి మాట్లాడారు ఈ ర్యాలీకి ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు కే అజయ్ బాబు జిల్లా కార్యదర్శి ఓ బి నాగరాజు సిఐటియు అధ్యక్షులు వీరన్న తిప్పన్న ఐఎఫ్టియు నాయకులు ప్రసాద్ తదితరులు ర్యాలీకి నాయకత్వం వహించారు ఈ సమ్మెలో కేంద్ర సంస్థలైన ఎల్ఐసి బిఎస్ఎన్ఎల్ బ్యాంకు ఉద్యోగులు తోపాటు అంగన్వాడి వర్కర్స్ ఆశా వర్కర్లు కార్మికులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో సిపిఐ పట్టణ కార్యదర్శి టి వీరేష్ మండల కార్యదర్శి కలబావిరాజు రైతు సంఘం సీనియర్ నాయకులు లక్ష్మీదేవి వ్యవసాయ నాయకులు కొత్తూరు గంగన్న బసాపురం గోపాల్ డిహెచ్పిఎస్ నాయకులు విజయ్ ఏ ఐ వై ఫ్ నాయకులు గిరి మల్లప్ప అంగన్వాడీ వర్కర్స్ నాయకులు జానకి వీరమ్మ తదితరులు పాల్గొని కార్మికులను ఉద్దేశించి ప్రసంగించారు

100 రోజుల ప్రణాళికను.. తనిఖీ చేసిన డిఇఓ

బనగానపల్లె .ఫిబ్రవరి 12, ప్రభాతవార్త:
ప్రభుత్వ జిల్లా పరిషత్ పాఠశాలలో పదవ తరగతి విద్యార్థుల ఉత్తీర్ణత శాతాన్ని మెరుగుపరిచేందుకు ప్రభుత్వము ప్రవేశపెట్టిన వంద రోజుల ప్రణాళిక కార్యక్రమాన్ని జిల్లా ఉన్నత విద్యాధికారి జనార్దన్ రెడ్డి గురువారము పరిశీలించారు. ముందుగా బనగానపల్లిలోని జిల్లా పరిషత్ బాలికల పాఠశాలను సందర్శించడం జరిగినది 100 రోజుల ప్రణాళిక లో భాగంగా 10 వ తరగతి విద్యార్థులకు జరుగుతున్న ప్రీ ఫైనల్ పరీక్షలు తనిఖీ చేయడం జరిగింది తర్వాత బోధనా సిబ్బంది తో జరిగిన సమావేశము లో 10 వ తరగతి విద్యార్థుల ప్రగతి గురించి 100 శాతం ఉత్తీర్ణత సాధించడానికి ఏ విధంగా విద్యార్థుల ను సన్నద్ధత చేయాలో ,వారికి బోధన మాత్రమే కాకుండా బాలికలకు అవసరమైన అన్ని విషయాలలో కావలసిన సలహాలు సూచనలు ఇస్తూ వారి అభివృద్ధి కి తోడ్పడాలని సూచించారు అనంతరం మధ్యాహ్న భోజనం కు తయారవుతున్న పదార్థాలు గురించి వంట నిర్వాహకులను ప్రశ్నించడం జరిగినది. అనంతరము మోడల్ స్కూల్ ను సందర్శించి అక్కడ 100 రోజుల ప్రణాళిక కార్యక్రమాన్ని పరిశీలించారు. విద్యార్థులకు అందిస్తున్న మెనూ పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి లు స్వరూప ,శ్రీనివాసులు ,పాఠశాలల ప్రధానోపా ధ్యాయులు మరియు ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

శ్రీ దుర్గా భోగేశ్వరస్వామిని సందర్శించిన ఏఎస్పీ

– మహాశివరాత్రికి బందోబస్తు ఏర్పాట్లు పరిశీలన

గడివేముల, ఫిబ్రవరి 12, ప్రభాతవార్త :
మండలంలోని శ్రీ దుర్గా భోగేశ్వర ఆలయాన్ని గురువారం నంద్యాల జిల్లా ఏఎస్పీ మందా జావళి అల్ఫోన్సా సందర్శించారు. ఆలయంలో శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని చేసిన ఏర్పాట్లు, బందోబస్తుపై ఆరా తీశారు. పాణ్యం సీఐ కిరణ్కుమార్, ఎస్ఐ నాగార్జునరెడ్డి, ఆలయ ఈఓ చంద్రశేఖర్‌రెడ్డి, ఆలయ చైర్మన్ కంది శ్రీనివాసులు, ఆలయ కమిటీ సభ్యులు, సిబ్బంది ఏర్పాట్ల వివరాలను ఏఎస్పీకి తెలియజేశారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని సౌకర్యాలు కల్పించాలని ఏఎస్పీ ఆదేశించారు.

కర్నూలు జిల్లాలో రెండు ఎక్సైజ్ షాపులకు రీ-నోటిఫికేషన్

కర్నూ లు హాస్పిటల్ ఫిబ్రవరి 11 ప్రభాతవార్త :

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఆదేశాల మేరకు, లైసెన్స్ ఫీ చెల్లించక ఆగిపోయిన రెండు ఎక్సైజ్ షాపులకు రీ–నోటిఫికేషన్ కర్నూలు జిల్లా ప్రొహిబిషన్ ఎక్సైజ్ అధికారి ఎం. సుధీర్ బాబు 1202న జారీ చేశారు. కర్నూలు జిల్లాలో ఎమ్మిగనూరు రూరల్ మండలం యూనిట్‌లో ఒకటి, చిప్పగిరి మండలం యూనిట్‌లో ఒకటి కలిపి మొత్తం రెండు షాపులకు ఆసక్తి గల దరఖాస్తుదారుల నుంచి రూ.2 లక్షల తిరిగి చెల్లించబడని రుసుముతో ఆన్‌లైన్ / ఆఫ్‌లైన్ / హైబ్రిడ్ విధానంలో దరఖాస్తులు ఆహ్వానించారు. దరఖాస్తులను ఫిబ్రవరి 21 సాయంత్రం 5 గంటల వరకు ఎమ్మిగనూరు, ఆలూరు ఎక్సైజ్ స్టేషన్లలో స్వీకరిస్తారు. వచ్చిన దరఖాస్తుల ఆధారంగా ఫిబ్రవరి 23న జిల్లా కలెక్టర్ కార్యాలయంలో లాటరీ ద్వారా లైసెన్సుదారులను ఎంపిక చేస్తారు. ఇటీవల ట్రేడ్ మార్జిన్‌ను 15 శాతానికి పెంచినట్లు, మిగిలిన కాలానికి రెండవ సంవత్సరంలో లైసెన్స్ ఫీజులో 2/3 వంతు మాత్రమే చెల్లిస్తే సరిపోతుందని తెలిపారు.

పిల్లలను రక్షించిన టూటౌన్ పోలీసులు

– టెక్నాలజీతో సహాయంతో సకాలంలో స్పందన
నంద్యాల, ఫిబ్రవరి 12, ప్రభాతవార్త ప్రతినిధిః

పట్టణంలోని గిరినాథ్ సర్కిల్‌లో నివాసం ఉండే శివకుమార్ ఉదయం కుటుంబ కలహాలతో భార్యతో గొడవపడి పిల్లలతో సహా ఆత్మహత్యచేసుకుంటానని బెదిరించాడు. అనంతరం పిల్లలను స్కూలు వద్ద నుడి తీసుకువచ్చి తన స్కూటిపై ఏవరికిచెప్పకుండా వెళ్లిపోవడం జరిగింది. దీంతో హుటాహుటిన తల్లి ఆమె తరుపు బంధువులు టూటౌన్ పోలీస్‌స్టేషన్‌కు చేరుకొని ఎస్ఐ సురేష్‌కు ఫిర్యాదు చేశారు. సిఐ అష్రప్ అదేశాల మేరకు స్పందించిన సురేష్ శివకుమార్ ఫోన్‌ను ట్రాక్ చేయడం జరిగింది. శివకుమార్ పిల్లలను తీసుకొని గుత్తిరోడ్డులో వెళ్తుండడం ట్రాక్‌లో చూపించింది. వెంటనే పిల్లల తల్లిని వారి బంధువులను స్వయంగా ఒక వెహికల్ ఏర్పాటుచేసి వారితో కానిస్టేబుల్‌ను పంపడం జరిగింది. శివకుమార్ గుత్తిలో వారి సోదరుని ఇంటికి చేరుకోవడంతో అక్కడికి చేరుకున్న కానిస్టేబుల్ శివకుమార్‌ని కుటుంబ సభ్ యులు ఉంటే చట్ట పరంగా పరిస్కరించుకోవాలని పిల్లలను ఇలా బెదిరించి తీసుకురావడం నేరమని మందలించి పిల్లలను తల్లివద్దకు చేర్చి స్వయంగా టూటౌన్ పోలీస్‌స్టేషన్‌కు బుధవారం రాత్రి చేరుకోవడం జరిగింది. పిల్లలను కుటుంబ కలహాలతో క్షణికావేశంలో ఏదైనా చేస్తాడని భయపడిన తల్లి టూటౌన్ పోలీసులు రక్షించి క్షేమంగా తీసుకువచ్ చినందుకు సిఐ సురేష్‌కు ధన్ యవాదాలు తెలిపారు. తనభర్త శివకుమార్ నుండి రక్షణ కల్పించాలని కోరింది. పిల్లల జాగ్రత్తకోసం స్పందించిన టూటౌన్ పోలీసులు, సిఐ అష్రప్‌కు ఎస్ఐ సురేష్‌ను పట్టణ ప్రజలు ప్రముఖులు ప్రశంసిస్తున్నారు.

తాగునీటి సమస్యపై రూ 3 లక్షల నిధులు మంజూరు

: వార్త కథనానికి స్పందించిన నియోజకవర్గ ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి
: త్రీఫేస్ విద్యుత్ తో నూతన బోరు పైపులైన్లు మంజూరు
: గ్రామ సమస్యలను వెంటనే పరిష్కరించిన ఎమ్మెల్యే కు ప్రత్యేక అభినందనలు టిడిపి మండల యూనిట్ ఇంచార్జి సోంపల్లి వెంకట్రావు
ఆత్మకూరు ఫిబ్రవరి 12 ప్రభాతవార్త

మండల పరిధిలోని ఇంద్రేశ్వరం గ్రామంలో త్రాగు నీటి సమస్య అనే శిరేషక ను ఈనెల 10వ తేదీ వార్త తెలుగు జాతీయ దినపత్రికలో ప్రచురించింది ఈ సమస్యను వెంటనే గ్రామ ప్రజలు మండల అధికారులు శ్రీశైలం నియోజకవర్గం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లగా తక్షణమే రూ" 3 లక్షలు నిధులు మంజూరు చేసి వెంటనే త్రాగునీటి సమస్యను పరిష్కరించే విధంగా అధికారులు చర్యలు చేపట్ట